VISALAANDHRA VIJAYAWADA Phone No 276

4 పేజీలు ఒకటిగా రిజిష్టర్డు నెం ▲ 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ సోమవారం ఆగస్టు 27, 1956 ★ సంచిక 134

భారత-ఇండొనేషియాల మధ్య వర్తక ఒడంబడిక

మరొక ఆరునెలలు పొడిగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

భారత-ఇండొనేషియా శేషమధ్య వర్తక ఒడంబడిక మరొక ఆరునెలలు పొడిగించబడినట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ నేడు ప్రకటించింది. ఈ ఒడంబడిక 1958 జనవరి 30 వ తేదీన రద్దయినది. 1956 ఫిబ్రవరి 30 వరకు లోనిది పొడిగించారు. ఇప్పుడు 1958 డిసెంబరు వరకు పొడిగించారు.

అఖిలభారత కిసాన్ మహాసభ వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 26

సెప్టెంబరు 7వ తేదీన ప్రారంభం కావలసిన 14 వ అఖిల భారత కిసాన్ మహాసభ వాయిదా పడిందని ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య ప్రసాద్ పుణాలో నేడిక్కడ ప్రకటించారు.

ఆ మహాసభ ఏపీ రాష్ట్రాలలో జరిగిన తర్వాతి తెలియజేస్తామని తెలియజేస్తున్నారు.

రాష్ట్రాలపునర్నిర్మాణబిల్లుకుపార్లమెంట్ ఉభయసభలఆమోదం

భారతదేశ పురోగమనంలో ఇదొక ప్రధానమైన ఘట్టమని రాజ్యసభలో పండిత పంత్ ఉద్ఘాటన

నిరశనదీక్షా విరమణకు శ్రీ మొరార్జీ నిర్ణయం

బహిరంగసభలోప్రసంగించడానికివీర్పాటు

అహమదాబాద్, ఆగస్టు 26

శ్రీ మొరార్జీ దేశాయి నేడు సాయంత్రం నిరాహారదీక్ష విరమణ చేస్తారని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ నేడు ప్రకటించింది. నేడు సాయంత్రం పదుగంటలకు జరిగే బహిరంగసభలో శ్రీ మొరార్జీ ఉపన్యసిస్తారు. ఆ సభలోగాని, ఆ తరువాతగాని నిరాహారదీక్ష విరమిస్తారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ భాయి సభలో మాట్లాడతారు.

సుమారు 80 మంది పురప్రముఖుల నేడో సంయుక్త ప్రకటనచేస్తూ శ్రీ మొరార్జీదేశాయి ఉపన్యాసాన్ని ప్రజలు శాంతియుతంగా వినాలని విజ్ఞప్తి చేశారు.

ద్విభాషారాష్ట్ర నిర్ణయాన్ని అహమదాబాద్ ప్రజలకు వివరించి చెప్పడానికి ఎట్టి అడ్డంకూ ఉండదని మహాగుజరాత్ విద్యార్థిసమితివారు ఒక ప్రకటన చేశారు.

పురప్రముఖుల చేసిన ప్రకటన ఈవిధంగా ఉంది.

"ప్రతి పౌరునికి తన ఉద్దేశాలను స్వేచ్ఛగా, నిర్భయంగా, నిరభ్యంతరంగా ప్రకటించుకోవడానికి ఉన్నదని, ప్రజాభిప్రాయంలో నిర్బంధంగాని, దౌర్జన్యంగాని ఉండకూడదని శ్రీ మొరార్జీ చెప్పిన అభిప్రాయంతో మేము ఏకీభవిస్తున్నాం.

"ప్రజాస్వామ్య విలువను అతిక్రమించినప్పుడు ప్రభుత్వానికి యిష్టం ఉన్నా, లేకపోయినా కొన్ని చర్యలను తీసుకోవలసి వస్తుంది.

"ప్రజాస్వామిక సమాజంలో ప్రజల తరువాత్యతలేమిటో గుర్తించేటట్టు చేయడానికి శ్రీ మొరార్జీ దేశాయి ఉపవాసదీక్ష ప్రారంభించారు."

ఈ సూచన పరిణామాల గురించి వెంటనే ప్రధాని నెహ్రూకు తెలియచేశారు.

మహాగుజరాత్ విద్యార్థి సమితి నాయకుల నేడు శ్రీ ఎస్ కె పాటిల్‌తో ఇక్కడ రెండు గంటల సేపు సంభాషణలు జరిపారు. పోలీసు కాల్పులపై విచారణ జరపాలనీ, మహాగుజరాత్ నిర్మించాలని వారు కోర్కెలను వెల్లడించారు. వారి కోర్కెలతో శాసనసభ్యులు ఏకీభవించకపోయినా, వారు చాల వత్రుతగలవారనీ, ప్రజాస్వామిక పద్ధతులపట్ల వారు చాల గౌరవం గల్గి ఉన్నారనీ శ్రీ పాటిల్ తెలియచేశారు.

ఢిల్లీలో హిందూ మహాసభ నాయకుని అరెస్టు

ఢిల్లీ, ఆగస్టు 25

అహమదాబాద్ హిందూమహాసభ కార్యదర్శి శ్రీ ఇంద్రప్రసాద్ అనబడే గరి బుధవారంనుండి ద్విభాషా రాష్ట్రానికి వ్యతిరేకంగా పార్లమెంటు రెండిటి నిరశనదీక్ష సాగిస్తున్నారు. అహమదాబాద్ పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని ఆగస్టు 31 వరకు జైలులో నిర్బంధించాలని మేజిస్ట్రేట్ ఉత్తరువు చేశారు.

బొంబాయి ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయి అహమదాబాద్‌లో నిరశన వ్రతం ప్రారంభిస్తే అతన్ని అధికారం చేపట్టడానికి ఒక డైరెక్టరును నియమించామని అన్నారు.

శ్రీ విద్యాసాగర్ రెడ్డి తగ్గించడానికి గాను దిగుమతులను కాంట్లా, భారీ కార్ మొదలైన రేపులకు ఓడలను తగ్గించరాదా?

శ్రీ అలగేశన్ ఆ విషయాన్ని పరిశీలిస్తున్నాం.

మరో ఉపప్రశ్నకు సమాధానం యిస్తూ కాంట్రాక్ట్ రేపులోనూ సరుకులను దిగుమతిచేసే విషయం పరిశీలిస్తున్నామని మంత్రి అన్నారు.

బెంగళూరు, ఆగస్టు 25

గతవారం కాలంపట్టి ప్రయాణీకుల రైళ్ళపై జరిగిన దాడిని పురస్కరించుకొని పోయ్యిగేసు పోలీసులు బెంగళూరు తదితర ప్రాంతాలలో సుమారు 15 మందిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ సమావేశ ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 25

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం నేటి సాయంత్రం 3 గంటలకు ఇక్కడ పార్టీ కార్యాలయంలో ప్రారంభమైంది.

అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ కుమార్ ఘోష్ కమిటీ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీనుండి నేడిక్కడకు వచ్చారు.

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు సోమవారం ఉదయం మద్రాసునుంచి విమానంలో ఇక్కడకు రానున్నారు.

శ్రీ అజయ్‌ఘోష్ ఇతర రాష్ట్రాల నాయకులు, రాజకీయ పరిస్థితుల్ని గురించి ముఖ్యంగా పశ్చిమ బంగాల పరిస్థితులను గురించి నేటి సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.

ఆంధ్ర మంత్రుల పర్యటన కార్యక్రమం

కర్నూలు, ఆగస్టు 25

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి శ్రీ కళా వెంకట్రావు గారు ఈ నెల 27వ తేదీ ఉదయం 9 గంటలకు విజయవాడ నుండి కర్నూలు వస్తారు. మంత్రి 9 గంటలకు విజయవాడ నుండి బయలుదేరుతారు.

వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఈ నెల 28 వ తేదీ సాయంకాలం 3 గంటలకు శుద్ధపల్లెకు వస్తారు. అక్కడ ప్రభుత్వ ఆస్పత్రికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఉపముఖ్యమంత్రి కార్యక్రమం

ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారి కార్యక్రమం సెప్టెంబరు 2 వ తేదీ ఉదయం 8 గంటలకు కొత్తూరు, 9 గంటలకు మోపిదేవి వారిపాలెం, 9½ గంటలకు అవనిగడ్డ, 11 గంటలకు ఏటిమొగ, 1 గంటకు ఎడుగుమండి, సాయంత్రం 3 గంటలకు రాజాపాలెం, 5½ గంటలకు కొల్లూరు, 7½ గంటలకు తెనాలి తెనాలిలో 10½ గంటల వరకు వుంటారు.

బొంబాయి వర్తకుల ప్రకటన

బొంబాయి, ఆగస్టు 25

బొంబాయిలోని ప్రముఖ వ్యాపారస్తులు, పారిశ్రామికాధినేతలు అహమదాబాద్ పౌరులకు ఒక విజ్ఞప్తి చేస్తూ శ్రీ మొరార్జీదేశాయి నిరశనదీక్షా విరమణకు తగు పరిస్థితులను కల్పించవలసిందిగా కోరారు.

'మొరార్జీ నిరాహార దీక్ష ప్రజాస్వామ్య విరుద్ధం'

నిరసనగా విద్యార్థుల వ్రతం

అహమదాబాద్, ఆగస్టు 25

ఆనంద్, కరమ్‌సాద్, కలోల్ విద్యా సంస్థలలోనుండి 12 మంది విద్యార్థులు నేడిక్కడికి వచ్చి శ్రీ మొరార్జీ ప్రారంభించిన నిరాహారదీక్షకు నిరసనగా కాంగ్రెసు భవనంముందు కాలనిర్గమనం లేకుండా నిరసన వ్రతం ప్రారంభించారు. శ్రీ మొరార్జీ నిరాహారదీక్ష ప్రారంభించడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు ప్రకటించారు.

తన సభకు రాకలేందనీ, తన ఉపన్యాసాన్ని వినకలేందనీ ఆయన ప్రజలను నిర్బంధిస్తున్నారని విద్యార్థులు ఆరోపణ చేశారు.

శ్రీ మొరార్జీ నిరాహారదీక్ష విరమించగానే తాము కూడా దీక్ష విరమిస్తామన్నారు.

దగుమతుల వలన ఓడ రేవులలో రద్దీ

చిన్న రేవులకుకొన్ని ఓడలనుమళ్లించాలని లోక్‌సభలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 25

ఇటీవల అకస్మాత్తుగా పెరిగిన దుక్కు, ఇనుము దిగుమతులవలన ఓడరేవులలో రద్దీ ఎక్కువై ఓడలను చాలకాలం నిలవజేయవలసివస్తున్నదని రవాణాశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఒ వి అలగేశన్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు జవాబుగా తెలియచేశారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కలకత్తా, బొంబాయిల్లో ఉక్కు, ఇనుము నిల్వకు వసతులు కల్పిస్తున్నామని, ఇవి దిగుమతి అయిన వెంటనే ఆయా స్థలాలకు రవాణాచేయడం సాధ్యం కాదు, లేదనీ అన్నారు.

ఇనుము, ఉక్కు, సిమెంటు, ఆహార పదార్థాలు దిగుమతులను దృష్టిలో పెట్టుకొని రైళ్ళ రవాణాను సమన్వయం చేయడానికి ఒక డైరెక్టరును నియమించామని అన్నారు.

శ్రీ నిడ్వాని రద్దీ తగ్గించడానికి గాను దిగుమతులను కాంట్లా, భావనగర్ మొదలైన రేవులకు ఓడలను మళ్లించరాదా?

శ్రీ అలగేశన్ ఆ విషయాన్ని పరిశీలిస్తున్నాం.

మరో ఉపప్రశ్నకు సమాధానం యిస్తూ కాండ్లా రేవులోనూ సరుకులను దిగుమతిచేసే విషయం పరిశీలిస్తున్నామని మంత్రి అన్నారు.

బెంగళూరు, ఆగస్టు 25

గతవారం కాలంపట్టి ప్రయాణీకుల రైళ్ళపై జరిగిన దాడిని పురస్కరించుకొని పోయ్యిగేసు పోలీసులు బెంగళూరు తదితర ప్రాంతాలలో సుమారు 15 మందిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

మహారాష్ట్ర, గుజరాత్‌లకై ఆందోళన ఇక ముందు కూడా

రాజ్యాంగ బద్ధమేనని భూపేష్‌గుప్త ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 25

లోక్ సభ ఆమోదించిన రీతిలో రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లు నేడు రాజ్యసభలో ఆమోదించబడింది. పార్లమెంటు ఉభయ సభలూ ఆమోదించాయి గాబట్టి, ఇప్పటికే ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్రపడగానే శాసనమవుతుంది.

భారతదేశంలోని రాష్ట్రాలను మొట్టమొదటిసారిగా సమగ్రమైన పద్ధతిలో పునర్నిర్మించడానికి పూర్వోద్దేశించబడిన ఈ శాసనం సంపూర్ణంగా అమలులోకి రావాలంటే దీనికి సంబంధించిన మరో రెండుబిల్లులను పార్లమెంటు ఉభయసభలూ ఆమోదించవలసి వుంటుంది. ఒకటి రాజ్యాంగ (సవరణ తొమ్మిదవ) బిల్లు, రెండు బీహార్‌లోని కొన్ని ప్రాంతాలను పశ్చిమ బంగాల్‌లోకి కలపాలంటే బంగాల్ - బీహార్ బిల్లు. సెప్టెంబరు రెండో వారంలోపల ఈ రెండు బిల్లులను కూడా పార్లమెంటు ఆమోదించడంతో రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లు శాసన మవుతుంది.

మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత ప్రజల పెట్టబడిన శాసనాల్లో కెల్లా ఈ శాసనంపైనే దేశంలో హెచ్చు వాద ప్రతివాదాలు జరిగాయి.

బిల్లును పరిశీలించేందుకు సంయుక్త సెలక్టుకమిటీ తీసుకొన్న కాలాన్ని మినహాయిస్తే ఈ బిల్లును దర్పించి ఆమోదించేందుకు పార్లమెంటుఉభయ సభలకూ ఒక నెలరోజులకు పైగా పట్టింది.

బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించగానే కేంద్ర వ్యవహారాల మంత్రి పండితపంత్ మాట్లాడుతూ "అదర్శమైన రాజ్యపాలనలోనూ భారతదేశం పాటించుతున్న పురోగమనంలో యిది మరొక ప్రధానమైన ఘట్టం" అని పేర్కొన్నారు.

"మన జాతీయమైన ప్రయాణం నేటికి పూర్తి అయినందుకు మిమ్మల్ని వందరిని అభినందించుచున్నాను మన మిప్పుడు సుస్థిరమైన స్థానానికి చేరుకొన్నాం" అని కూడా ఆయనన్నారు.

సవరణల త్రోసివేత

రాష్ట్రాల బిల్లుపై శ్లాఘనీయ చర్చ మరలనేడు ప్రారంభమైనప్పుడు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన అనేక సవరణలు వీగిపోయాయి.

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ భూపేష్ గుప్త భాషాపరీక్షా మైనారిటీలుగా వుండే వారికి కలుగకేసే రక్షణలను వివరించే ఒక సూతన అధ్యాయాన్ని బిల్లులో చేర్చాలని ప్రతిపాదించిన సవరణ నిరాకరించబడింది.

అలాగే భారత దేశంలోనటితోపాటు ఆంధ్రప్రాంతానికికూడా ఎన్నికల జరపాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె వి కె కల్లభరావు ప్రతిపాదించిన సవరణనుకూడా దేశ వ్యవహారాలమంత్రి నిరాకరించారు.

[ఈ సవరణపై జరిగిన చర్చను దేశ యిస్తున్నాం సం]

రాష్ట్రాల్లో ఎన్నికసభలనురద్దు చేయాలన్న మరొక సవరణనుకూడా సభ వారు త్రోసిపుచ్చారు.

రద్దయిన తిరువాన్కూర్ కొచ్చిన్ శాసన సభ్యులలోనూ, వేర్వేరు లోపాలు వున్న మద్రాసులోని మలబార్ శాసనసభ్యులలోనూ కలిపి నూతన దేశీయ శాసనసభను ఏర్పాటు చేయాలన్న సవరణను కూడా తిరస్కరించారు.

కేంద్ర పాలిత ప్రాంతాలుగా వుండిపోయిన ఢిల్లీ, హిమాచలప్రదేశ్ త్వరగా పైకి విద్యాపాలు వాగిస్తూ మునిసిపాలిటీలకు శాసనసభలను ఏర్పాటు చేయాలన్న సవరణకూడా వీగిపోయింది.

ఆంధ్రప్రదేశ్‌కు ఎన్నికసభను ఏర్పాటు చేయాలని కోరుతూ హైదరాబాద్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ అబ్బూర్ అలీఖాన్ ఒక సవరణను తీసుకువచ్చారా దాని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు బలపరిచారు.

శ్రీ వి కె థగే (హైదరాబాద్) సవరణను బలపరుస్తూ ఎన్నికసభ శాసనసభ శాఖాలని ఆంధ్ర శాసనసభ, హైదరాబాద్ శాసనసభ ఇంతకుముందు తీర్మానాలు చేశాయి గాబట్టి ఎన్నికసభకు బిల్లులో అవకాశాన్ని కల్పించడానికి రాజ్యాంగ సంబంధంగా చిక్కు వచ్చదని వాదించారు.

దేశవ్యవహారాలమంత్రి శ్రీ పంతార్ సమాధానం చెప్పుతూ సవరణపట్లు తమకు సానుభూతిని లేదనిఅంటూ, మారిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం చేయడం అవసరమనీ, అందువలన ప్రభుత్వం ఆ సవరణను ఆమోదించజాలదని చెప్పారు.

బిల్లు తృతీయ పఠనం

అనంతరం సభవారు బిల్లు తృతీయ పఠనాన్ని తీసుకొన్నారు.

బిల్లు తృతీయ పఠనం సందర్భంలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త ప్రసంగిస్తూ ఈ బిల్లును పార్లమెంటు ఆమోదించిన తరువాత బొంబాయి మహారాష్ట్రీలు, గుజరాతీలూ, తమ తమ భాషారాష్ట్రాల కోసం ఆందోళనను కొనసాగించడం రాజ్యాంగ రీత్యా సరియైనదే కాగలదని వ్యక్తం చేశారు.

శ్రీ యస్ యస్ మజుందార్ (డెమోక్రాటిక్ - ఒరిస్సా) బీహార్‌లోని సరైకెల్లా, ఖర్సవాన్ ప్రాంతాలను ఒరిస్సాలో కేర్పరేడు కాబట్టి ఈ విషయంలో ఒకటిన్నర కోట్ల ఒరిస్సా ప్రజల్లో బాధ అలాగే వుండకలదన్నారు.

శ్రీ రెడ్డి (కాంగ్రెసు - హైదరాబాద్) మాట్లాడుతూ బిల్లు

(మిగతా 6 వ పేజీలో)

ఈజిప్టుపై దాడికి ఫ్రెంచి, బ్రిటిషుబలాలఆయత్తం?

తమ సైనిక దళాలను పెద్దఎత్తున మధ్యప్రాచ్యానికి తరలిస్తున్నాయనివార్తలు

లండన్, ఆగస్టు 25

సూయజ్ వివాదాన్ని పురస్కరించుకొని బ్రిటిష్ ప్రభుత్వం మూడవ బ్రిటిషు పదాతి సైన్యాన్ని మధ్య ప్రాచ్యానికి తరలిస్తున్నదని నేడిక్కడ పత్రికలు ప్రకటించాయి. ఫ్రాన్సు దేశానికి చెందిన అత్యంత అధునికమైన యుద్ధనౌక 'డిగ్రాస్' మధ్య ప్రాచ్యానికి బయలుదేరి వెళ్లుతున్నట్లు పారిస్‌నుంచి వస్తున్న వార్తలు తెల్పుతున్నాయి.

మూడో బ్రిటిషు పదాతి సైన్యాన్ని మధ్య ప్రాచ్యానికి తరలించేందుకు బ్రిటిషు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఆ సైన్యంతో ప్రస్తుతం ఇంగ్లండులో త్వరితగతిన సైనిక విన్యాసాలు జరిపిస్తున్నారు. ఆ తర్వాతి పూర్తి అయిన తర్వాత, మధ్య ప్రాచ్యానికి తరలిస్తారని తెలుస్తోంది.

ఇది ఇలా వుండగా, బ్రిటిషు యుద్ధనౌకలన్నింటిలోకి పెద్దదైన 20527 టన్నుల 'కెవన్' నౌక మధ్య ప్రాచ్యానికి బయలుదేరి వెళ్ళటం కోసం మెడిటరేనియన్ రేవులో సిద్ధంగా వుంది. బ్రిటిషు ప్రభుత్వ యుద్ధనౌకలు కాకుండా అమెరికా వాణిజ్య ఓడలను కూడా కిరాయికి తీసుకొని, మెడిటరేనియన్ రేవులో సిద్ధంగా వుంచారు.

ఫ్రాన్సు దేశానికి చెందిన అధునిక యుద్ధనౌక 'డిగ్రాస్' రేవు బుధవారం కాకు బ్రెస్ట్ నుంచి మధ్యధరా ప్రాంతానికి బయలుదేరబోతున్నది.

మధ్యధరా ప్రాంతంలోని ఫ్రెంచి కాలాలపై పర్యవేక్షణ వైస్ అడ్మిరల్ విక్టోర్ బాస్టోట్ పారిస్‌లో కలవారా బలాలన్నీ త్వరగా పైకి విన్యాసాలు వాగిస్తూ త్వరగా పైకి విన్యాసాలు వాగిస్తూ నాలా బలాలన్నీ మధ్యధరా ప్రాంతానికి తరలి వెళ్లిపోతాయనీ, బహుశా వచ్చేవారం ప్రారంభంలో అలాంటి పనుకు పాటికి అంతకన్నా పారిస్ రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

లండన్ సభ ఫలితాలపై వ్యాఖ్యలు

లండన్, ఆగస్టు 25

లండన్ సమావేశంలో పాల్గొన్న ఇరాన్ విదేశాంగమంత్రి డాక్టర్ ఆలీ అస్గర్ లండన్ సభ ఫలితాలపై నేడు వ్యాఖ్యానిస్తూ, 18 రాజ్యాల ప్రతిపాదనలను ఈజిప్టు తిరస్కరిస్తుందని తాను భావించటం లేదన్నారు. అయన నేడు స్వదేశానికి బయలుదేరి వెళ్ళారు.

ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి నేడిక్కడ నుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్ళేముందు విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ఇలా అన్నారు.

"లండన్ సమావేశం పూర్తిగా విఫలమైంది. ప్రపంచ దేశాల అభిప్రాయాన్ని నాసర్ తిరస్కరిస్తారని నేను అనుకోలేదు."

సూయజ్ సమస్యపై సంప్రతింపులు జరపటానికి నాసర్ సిద్ధంగా వున్నట్లు తాను నమ్ముతున్నానని పాకిస్తాన్ విదేశాంగమంత్రి హమీదుల్ హక్ చౌధ్రీ నేడిక్కడ ప్రకటించారు.

18 రాజ్యాల సభ్యత్వాన్ని ఈజిప్టు పూర్తిగా ఆమోదించకపోయినా, ఆ పథకం ప్రాతిపదికపై చర్చించడానికి సిద్ధపడగలదని తాను అనుకొంటున్నానని ఆయన అన్నారు.

సూయజ్ వివాదంవల్ల విషమ పరిణామాలు ఏర్పడేప్రమాదం

ఇంకా తొలగిపోలేదని భారతప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ హెచ్చరిక

లండన్, ఆగస్టు 25

సూయజ్ వివాదంవల్ల ఉత్పన్నమైన పరిస్థితి యింకా విషమంగానే వున్నదని లండన్ సమావేశంలో పాల్గొన్న భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి కె కృష్ణ మీనన్ నేడిక్కడ ప్రకటించారు.

పశ్చిమ రాజ్యాలు అక్రమ ఆంక్షలు విధించటం, ఈజిప్టు దళాలు విరుచుకుపడటం, మధ్యప్రాచ్యంలో ఈ సమస్యపై తలుపుతున్న భారీ ప్రమాదం-వీటన్నిటివల్ల ఏక్షణంలోనైనా ఏమైనా జరగవచ్చునని ఆయన హెచ్చరించారు.

భారతీయ పౌరశాస్త్రజ్ఞుల సంఘం కాకు, శ్రీ కృష్ణమీనన్ గౌరవార్థం ఏర్పాటు చేసిన అల్పాహార విందు సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా పేర్కొన్నారు.

అంతకు లండన్ సమావేశంలో భారతదేశం పాల్గొన్నందువల్ల పశ్చిమ రాజ్యాలకు కలుగుతున్న ఇబ్బందులు మధ్యప్రాచ్యం మొదట్లో భారత ప్రభుత్వానికి కన్గిందనీ, అయినప్పటికీ సూయజ్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించటం కోసం కష్టించవలసి లేకుండా కృషి చేయాలన్న తపనతో చివరకు లండన్ సభలో పాల్గొనటానికి భారత ప్రభుత్వం నిశ్చయించిందనీ ఆయన చెప్పారు.

ఆ విందులో పాల్గొన్న వారిలో 'హిందూస్థాన్ టైమ్స్' పత్రికా సంపాదకుడు శ్రీ శేషదాస్ గాంధీ కూడా వున్నారు.

రష్యా పర్యటనకు సోర్బోన్ పయనం

జకార్తా, ఆగస్టు 25

ఇండోనేషియా అధ్యక్షుడు డాక్టర్ సోకార్నో సోవియట్ యూనియన్, చైనా, యుగోస్లావియా, చెకోస్లావాకియా దేశాలలో పర్యటించటం కోసం రేపు ఇక్కడనుంచి బయలుదేరుతున్నారు.

ఆయన వెంట దాదాపు 40 మంది ప్రభుత్వోద్యోగులు కూడా వెళ్లు లండన్ సభలో పాల్గొనటానికి భారత తున్నారు.

కాంగ్రెసువాదులకు గాంధీజీ హెచ్చరిక

గుజరాతీ పత్రికలలో పునర్ముద్రణ

అహమ్మదాబాద్, ఆగస్టు 25

1947 లోనే కాంగ్రెసువాదులకు హెచ్చరిస్తూ, గాంధీజీ చెప్పిన కొన్ని మాటలను ఇటీవల గుజరాతీ పత్రికలు ప్రముఖంగా ప్రకటించాయి.

"బ్రిటిషువారి కలెక్టరే, తుపాకీ అందుకొని మన ప్రభుత్వం పరిపాలన పూని పలేను అనుపక్ష న్యాయాలను చేయటం ద్వారా కాంగ్రెసు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోతే అయితే అలాగే కంటక్టరాల అనుభవాన్ని ఆధారం చేసుకొని, శౌర్యం చెప్పటానికి పూనుకొన్నాను ఈ సమయంలో కనుక కాంగ్రెసు వాదులు ప్రజలకు సేవచేయటానికి మాత్రమే వారికి ద్రోహం చేసి, వారి నెత్తిపై పెత్తనం చలాయించటం ప్రారంభిస్తే, త్వరలో తిరుగుబాటు ప్రారంభమై తీరుతుంది. నేను ప్రతిజ్ఞపూనా, లేకపోయినా అలా జరగటం తప్పదు. తెల్లదొరల కోసం ప్రజలు నేడు ప్రారంభిస్తారు. తెల్లదొరలు ధరించినవారిని చాలకొనుటకాక వీటన్నిటికీ అతకరంగా తీసుకొని మాడోయడం అవుతుంది."

—మహాత్మా గాంధీ ప్రాణిక గాంధీ దినోత్సవం "1947 లో దీపావళిలో మన కర్తవ్యాలు"

లండన్ సభ పూర్తి వివేదిక

ఈజిప్టుకి సమర్పణ

లండన్, ఆగస్టు 25

లండన్‌లో జరిగిన సూయజ్ సమావేశ చర్చల ప్రతిపక్ష నివేదికను బ్రిటిషు ప్రభుత్వం నేడు ఈజిప్టుకు అందచేసింది.

లండన్ సమావేశ ప్రతిపాదనలకు ఈజిప్టు అందచేయాలని 22 దేశాల సమావేశంలో చేసిన నిర్ణయాన్ను సారం సమావేశాధ్యక్షుడు, బ్రిటిషు విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్ తరపున ఆ నివేదిక ఈజిప్టు రాయబార కార్యాలయానికి చేరు అందచేయబడింది.

1956 ఆగస్టు 27 సోమవారం
దుర్ముఖినామ సంవత్సర
శ్రావణ బహుళ
షష్ఠి రా 11-5
అశ్విని ఉ. 6-37

విశాలాంధ్ర

సోమవారం 27-8-56

రాష్ట్రాల బిల్లు

రాష్ట్రపునర్నిర్మాణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలూ ఆమోదించాయి రాష్ట్రపతి ఆమోద ముద్రతో శాసన రూపం ధరించడమే ఇక తరువాయి

రాజ్యసభలో, ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ కేంద్ర హోంశాఖా మంత్రి, శ్రీ గోవింద వల్లభ పంత్ 'ఆదర్శమైన రాజ్యస్థాపన కోసం భారతదేశం సాగిస్తున్న పురోగమనంలో ఇది మరొక ప్రధానమైన ఘట్టం' అన్నారు

భారత ప్రజలందరూ ఒకే జాతికి చెందిన వారన్నది ఎంత సత్యమో, ఈ మహాజాతిలో వివిధ ఉపజాతులున్నవనే విషయం కూడా అంతే సత్యం ప్రత్యేకభాష, సంస్కృతులు గల ఈ వివిధ ఉపజాతులకు భాషారాష్ట్రాలను ఏర్పరచినపుడే, వివిధ ప్రాంతాలు సమగ్రాభివృద్ధి పొందగలవు భారత జాతి ఐక్యత కూడా సుస్థిరం కాగలదు.

భారత జాతీయోద్యమం ఈ వాస్తవ విషయాన్ని గుర్తించి, బ్రిటిషు వ్యతిరేక పోరాటాలం లోనే, భాషారాష్ట్ర పునర్నిర్మాణ నినాదం చేబట్టింది జాతీయోద్యమము, భాషారాష్ట్రోద్యమము చేదోడు వాదోడుగా అభివృద్ధిచెందాయి - వివిధభాషలు మాట్లాడే ప్రజలను ఒక బహుభాషా రాష్ట్రంలో కలిపి, వారి మధ్య కీచులాటలు కల్పించి అందరిపైన పెత్తనంచేయ ప్రయత్నించిన బ్రిటిషు పరిపాలకుల కుతంత్రాలకు వ్యతిరేకంగా భాషా రాష్ట్రోద్యమం తల ఎత్తింది కనుకనే బ్రిటిషు పరిపాలననుండి భారతదేశం విముక్తి చెందిన వెంటనే భాషారాష్ట్రాలను ఏర్పరచాలన ప్రజావాంఛ ఇనుమడించింది

ప్రస్తుత రాష్ట్రపునర్నిర్మాణ బిల్లు ఫలితంగా, తెలుగు భాష మాట్లాడే ముక్కోటి ఆంధ్రుల చిరకాల వాంఛితమైన విశాలాంధ్ర ఏర్పడుతున్నది అలాగే భర్యకేరళ, సంయుక్త కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు కూడా భాషా ప్రాతిపదికపై ఏర్పడుతున్నాయి ఈ బిల్లు ఫలితంగా మన చిరకాల వాంఛతం ఈడేరుతున్నందుకు ఆ యా ప్రాంతాల ప్రజలు తప్పక హర్షామోదాలు వెలిబుచ్చగలరు

కాని, 1957 లో జరిగే సాధారణ ఎన్నికలతోపాటే ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర ప్రాంతంలోకూడ శాసనసభకు ఎన్నికలు జరపాలన్న సవరణను కేంద్ర ప్రభుత్వం ఆమోదించక పోవటం విచారకరం అలా చేసి ఉంటే నూతనంగా ఏర్పడుతున్న ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వ్యక్తత ఏర్పడే అవకాశం కలిగేది,

ఇంతకంటె తీవ్రమైనలోపం మరొకటి జరిగింది దాదాపు భారత దేశమంతా భాషా రాష్ట్రాలు ఏర్పడు తుండగా మహారాష్ట్ర గుజరాత్ ప్రజలకు మాత్రం భాషా రాష్ట్రాలు నిరాకరించబడినవి తత్ఫలితంగా వారిలో తీవ్రఅసంతృప్తి ఏర్పడింది కొద్దిమంది స్వార్థపరుల ప్రయోజనాలకు లొంగి, కేంద్ర ప్రభుత్వం బొంబాయితో కూడిన సంయుక్త మహారాష్ట్ర మహా గుజరాత్ రాష్ట్రాలను ఏర్పరచ నిరాకరించింది బొంబాయిని ప్రత్యేక రాష్ట్రం చేస్తామని లోంతిశాలం, కేంద్ర పాలిత ప్రాంతం చేస్తామని మరొంతశాలం బేరాలుపెట్టి చివరకు ఈ మహారాష్ట్ర, గుజరాత్ ప్రాంతాలతో కూడిన ద్విభాషా రాష్ట్రాన్ని ఏర్పరచింది ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా గుజరాత్ ప్రజానీకం నిరసన తెలిపినా ఖాతరుచేయక, ద్విభాషారాష్ట్ర నిర్ణయాన్నే మొండిగా అమలు జరుపుతున్నది గుజరాత్ ప్రజాందోళనను అణదివేయుటకై దారుణమైన నిర్బంధ విధానాన్ని ప్రయోగించింది

రాష్ట్ర పునర్నిర్మాణ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం భాషా సూత్రానికి ఖచ్చితంగా కట్టుబడలేదని, ఆయా పరిస్థితులలో కొన్ని వర్గాల స్వార్థ ప్రయోజనాలకు లొంగిపోయిందని ఈ ఒక్క విషయమే స్పష్టం చేస్తున్నది

అంతేకాదు, భాషారాష్ట్రాలను నిర్మించిన సందర్భంలో కూడా, ప్రజాభాంఛను వ్యతిరేకంగా అఖరు క్షణం వరకూ ద్విభాషారాష్ట్ర వాదనకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహమిస్తూనే వచ్చింది బెంగాల్, బీహారులను కలిపి ద్విభాషా రాష్ట్రం ఏర్పరచాలని ప్రయత్నించింది బెంగాలీ, బీహారీ ప్రజలు తీవ్రమైనఆందోళన చేసినమీదటనే, కేంద్రప్రభుత్వం అప్రతిష్ఠాకరమైన అప్రతిపాదనను విరమించుకున్నది దక్షిణ ప్రదేశ్ వాదనకు కూడా కేంద్రంలోని కొన్ని వర్గాలు కొంతకాలం పాటు ప్రోత్సాహ మిచ్చిన విషయం అందరికీ తెలిసినదే

బొంబాయి ద్విభాషా రాష్ట్రం విషయంలో, నేడు కాకపోతే మరికొంత కాలానికైనా కేంద్రం తన 'కర్ణయాన్ని మార్చుకోకతప్పదు ద్విభాషా రాష్ట్రంలో మహారాష్ట్ర, గుజరాత్ ప్రజల మధ్య కీచులాటలు, స్పర్థలు ఎక్కువ కాగలవు మహా గుజరాత్, సంయుక్త మహారాష్ట్రాలను ఏర్పరచాలన్న ప్రజాందోళన కొనసాగుతూనే ఉండగలదు చిట్టచివరకు, బొంబాయి ద్విభాషా రాష్ట్ర పరిపాలన ఆచరణలో అసాధ్యమై, సంయుక్త మహారాష్ట్ర, మహా గుజరాత్‌లు ఏర్పడగలవు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రరాష్ట్రం వేరుపడిన ఉదహరణే ఇందుకు నిదర్శనం.

కనుక "మన మిప్పుడు సుస్థిర స్థానానికి చేరుకున్నాం మన సుదీర్ఘ ప్రయాణం పూర్తి అయింది" అని శ్రీ పంత్ రాజ్యసభలో పలికిన వాక్యాలు నిజంగా వు మహారాష్ట్ర, గుజరాత్ ప్రజలు సైతం, కోటి ప్రజలవలె భాషా రాష్ట్రాలను సాధించుకున్నప్పుడే, మన సుదీర్ఘప్రయాణం పూర్తిగాగలదు భారత జాతీయైక్యతకు సుస్థిరమైన పునాది ఏర్పడగలదు

కేంద్ర ప్రభుత్వ జవుళి విధానానికి వ్యతిరేకత

అఖిలభారత చేనేత బోర్డులోని అనధికార సభ్యులు రాజీనామా ఇస్తారట

బొంబాయి, ఆగస్టు 25

అఖిలభారత చేనేత బోర్డులోని అనధికార సభ్యులు పరుంపడిన కేంద్రప్రభుత్వ జవుళి విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చుకోనపోతే చేనేత ప్రతినిధులు సంయుక్తంగా తమ పదవులకు రాజీనామాపెట్ట నిశ్చయింపవచ్చునని బోర్డు సభ్యుడు శ్రీ మూదాని సోమవారం ఈ విషయ తెలియజేశారు

ఈ చర్యకు తలపడేముందు చేనేత ప్రతినిధులు ప్రధానమంత్రిని, ప్రణాళికాసంఘంవారిని, కాంగ్రెసు అధినాయకత్వాన్ని కలుసుకోవచ్చునన్నారు బోర్డులో వున్న పన్నెండుమంది అనధికార సభ్యులలో పదహారుగురు ఇక్కడ సమావేశమై సమర్పించబడిన ప్రభుత్వ విధానాన్ని గురించి ఈవేళ చర్చించారని తెలియజేశారు

ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని శ్రీ సోమప్పగారు చెప్పారు ప్రభుత్వ విధానంవల్ల చేనేత వారిలో ఎక్కువమంది నిరుద్యోగానికి గురిఅవుతున్నారన్నారు తత్ఫలితంగా లక్షలాది ప్రజల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిస్తుందన్నారు

సమావేశానికి శ్రీ ఎస్ జి రంగాగారు కూడ హాజరయ్యారు

వృత్తి విద్యా శిక్షణకు అఖిలభారత సమితి

న్యూఢిల్లీ, ఆగస్టు 25

వృత్తి విద్యల శిక్షణకు ఒక అఖిల భారత సమితిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన మీదట కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది

ఈ సమితి త్వరలో పనిని ప్రారంభిస్తుంది

చేతి వృత్తులవారి శిక్షణను, కేవలం కుటీర వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలను సమన్వయం చేయడానికి ఈ సమితి కృషిచేస్తుంది శిక్షణలో సమాన స్థాయిలుండేట్లు చూస్తుంది దేశవ్యాపంగా వృత్తి విద్యలో నిపుణులని చూపినవారికి ఎక్కువమంది నిస్తుంది

ఈ సమితికి కేంద్ర కార్మికశాఖా మంత్రి అధ్యక్షుడుగా వుంటారు ఇందులో అవసరమైన ఇతరశాఖల ప్రతినిధులు, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్కొక్క ప్రతినిధి వుంటారు యజమానుల సంఘం, కార్మిక సంఘం, వృత్తిసంఘాలు, అనుభవజ్ఞులనుండి ఒక్కొక్క ప్రతినిధి ఆ భాషాంతరిక విద్యాసమితినుండి ఒక ప్రతినిధి ఉంటారు

వృత్తి విద్యల సర్టిఫికెట్లు పరీక్షలనలకు ఏర్పడిన అఖిలభారత సమితి సిఫారసులనుబట్టి ఈ సంస్థ ఏర్పరచబడింది

కార్మికులకు ప్రావిడెంట్ విధి

హెచ్చించాలన్న కమ్యూనిస్టు సభ్యుని ప్రతిపాదనకు రాజ్యసభ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 24

కార్మికుల ప్రావిడెంటు నిధికి యజమానులు, కార్మికులు యిచ్చే వాటాను నూటికి 8½ లకు పెంచుతూనూ, నెలకు రు 45/- అంతకంటె తక్కువ వేతనంగలవారు ఎట్టివాటా యిచ్చుటలో నిష్కర్ష లేకుండాను కార్మికుల ప్రావిడెంటు నిధి చట్టాన్ని సవరించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్ కె శేఖర్ ప్రతిపాదించిన బిల్లును నేడు రాజ్యసభ నిరాకరించింది

బిల్లును శ్రీ భూపేష్‌గుప్త బలపరిచారు

కార్మిక శాఖా ఉపమంత్రి శ్రీ అలిదలీ మాట్లాడుతూ కార్మికులందరికీ బిల్లుద్వారా తీసుకురావడం మొదటి కర్తవ్యమన్నారు ఇది జరిగినతరువాత నిధి కిచ్చే వాటాలను పెంచవచ్చన్నారు ప్రగతిశీల సంఘం ఈ విషయాన్ని గమనంలోకి తీసుకుందనీ, ఇంకా కఠినంగా పరిశీలించాలనుకుంటోందని అన్నారు కార్మికులకు ప్రావిడెంటునిధి ఎక్కువగా ఉండటం మంచిదే కాని పరిస్థితులను మూసి వేయుందేదిగా మాత్రం ఉండకూడదన్నారు

పొగాకు కార్మికులలో, ఫ్యాక్టరీ కార్మికులలో నూటికి 70మంది కాంట్రాక్టు కార్మికులుగా వుండడంకలవ ప్రావిడెంటునిధి ముట్టడంలేదని చేసిన ఫిర్యాదును గురించి విచారణ జరుపుతామని శ్రీ అలిదలీ అన్నారు

శ్రీ శేఖర్ బిల్లుకు 11 ఓట్లు అనుకూలంగా, 18 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి బిల్లు వీగిపోయింది

రైల్వే సిబ్బంది పని గంటలు

లోక్‌సభలో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

రైల్వే సిబ్బంది పని గంటలు, విశ్రాంతి, అదనపు పని, తదితర అంశాలకు సంబంధించిన రైల్వే సవరణ బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది రాజ్యసభ యీ బిల్లును యథాతథంగా ఆమోదించాలని శ్రీ చింతల్‌రావు (కమ్యూనిస్టు), ఫ్రాంక్ ఆంథోనీ గారలు కోరగా ఉపమంత్రి శ్రీ అలగేశన్ నిరాకరించారు

ఏకధాటిగా పనిచేసే కార్మికుడు పగటిపూట ఏనెలలోగాని వారానికి రెండు గంటలకు మించి పని చేయకూడదని బిల్లులో ఒక అంశంవుంది ఇలాంటి అంశం ప్రపంచంలో అభివృద్ధి చెందిన ఏ దేశంలో నూ లేదని శ్రీ ఆంథోనీ అన్నారు "పగటిపూట ఏనెలలో గానీ" అనే మాటలను తీసివేయాలని, రన్నింగ్ స్టాఫ్‌కి అదనపు పని వారం ప్రాతిపదికపై లెక్కగట్టాలని ఆయన సూచించారు

శ్రీ చింతల్‌రావుగారు కూడా అదే విధంగా కోరారు ద్వితీయ ప్రణాళిక నిర్వహణలో బృహత్ కర్తవ్యాలను నిర్వహించవలసి వున్న రైల్వే కార్మికులకు ఆదర్శప్రాయమైన యజమానిగా రైల్వే మంత్రిత్వశాఖ వుండాలన్నారు

చర్చకు శ్రీ అలగేశన్ జవాబు చెబుతూ, ప్రభుత్వ విధానాలను అనుసరించి పనిపుర్నున్న రైల్వేలోర్డుకు ప్రభుత్వంవన్న కేవలశక్తి తక్కువని భావించకూడదన్నారు

వ్యభిచార నిర్మూలన బిల్లు

లోక్‌సభచే సెలెక్టు కమిటీకి నివేదన

న్యూఢిల్లీ, ఆగస్టు 25

పిల్లలరక్షణ బిల్లును, స్త్రీలలో వ్యభిచార నిర్మూలన బిల్లును చర్చ లేకుండానే సెలెక్టుకమిటీకి పంపడానికి నేడులోక్‌సభ నిశ్చయించింది

పిల్లలబిల్లు "కి" తరగతి రాష్ట్రాలలో జారీయైనా తిరిగే పిల్లల రక్షణ, పోషణ, విద్యలకు సంబంధించినది దీనిని రాజ్యసభ ఈవరకే ఆమోదించింది

వ్యభిచార నిర్మూలనకు సంబంధించిన బిల్లుకు ప్రభుత్వం జతచేర్చిన వివరణలో, కొన్ని రాష్ట్రాలలో ఈ విషయమై చట్టాలున్నవని, అయితే ఆ చట్టాలు సమర్థవంతమైన పద్ధతిలో లేవని పేర్కొనబడింది అందుచేత కేంద్ర చట్టం చేయవలసిన అవసరం ఏర్పడిందన్నది

రాష్ట్ర ప్రభుత్వాలు లైసెన్సు ఇస్తేతప్ప స్త్రీల సమస్థరణ కేంద్రాలను ఎవ్వరూ స్థాపించరాదని బిల్లు నిర్దేశిస్తున్నది

ప్రణాళిక వారోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 25

హైదరాబాద్ రాష్ట్రమంతటా వచ్చే నెల 8 వ తేదీనుండి ప్రణాళిక వారోత్సవం జరుపబడుతుంది ద్వితీయ ప్రణాళిక ప్రాముఖ్యాన్ని గురించి ప్రజలకు వివరిస్తారు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తారు

ఈ సందర్భంలో హైదరాబాద్ నగరంలో ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఫలితాలను తెలిపే ప్రదర్శనశాలను ఏర్పాటు చేస్తున్నారు

రాష్ట్రంలో ఆహార ధాన్యాల ధరల పెరుగుదల

కర్నూలు, ఆగస్టు 25

రెవెన్యూ బోర్డువారు ప్రకటించిన లెక్కలప్రకారం, విశాఖపట్నంలో ఆహారధాన్యాల ధరల సూచిక, 13 పాయింట్లు పెరిగింది ఏలూరులో 14 పాయింట్లు పెరిగింది

కనీస వేతనాల చట్టంప్రకారం పైరెండు నగరాలకు ప్రతినెల జీవనవ్యయసూచిక లెక్కలు ఇవ్వబడుతున్నాయి జూలై కి ఇచ్చిన లెక్కలను బట్టి చూస్తే, రాష్ట్రమంతటా ఆహారం ధరలు పెరుగుతున్నట్లు కనబడుతున్నది

కర్నూలులో కూడా ఆహార ధాన్యాల ధరలు పెరిగాయి వాటి పోలు పెట్టాలని వీరి ప్రజలు కోరుతున్నారు (పి. వి)

'పశువుల మేతకు పుల్లరి పెంచవద్దు'

ఆంధ్ర రెవెన్యూ మంత్రికి వినతిపత్రం

కర్నూలు, ఆగస్టు 25

ఆవులు కన్నతరువాత పశువులను అడవులలో మేపుటానికై దానికై విధించిన పుల్లరి మరల పెంచకూడదని నెల్లూరు జిల్లా రైతుసంఘం తరఫున ఆంధ్ర రెవెన్యూశాఖామంత్రికి ఒక వినతిపత్రం సమర్పించబడింది

గొర్రెకు మూడణాలు, ఆవుకు ఆరణాలు, బర్రెకు రూ ప్రకారం పుల్లరి విధించడానికి వెనకటి శాసనసభ ఆమోదించింది ఈ రేట్లను మరల పెంచాలని ఇప్పటి ప్రభుత్వం సంకల్పించింది

నెల్లూరు జిల్లాలో ఎస్టేట్లకు సంబంధించిన చిన్నచిన్నతిప్పలను అడవులనుండి తొలగించి, రిజర్వు లైనులు విడగొట్టేకరకు పశువులను స్వేచ్ఛగా మేపుకోనివ్వబలసినదని అటవీఉద్యోగులకు ఉత్తర్వులు పంపాలని వినతిపత్రంలో కోరారు ఎస్టేటు హాయాంలో వుండిన కంచెల కేలం పాటులు బహిష్కరించి, అడవి పుల్లరి వేరొకప్రక్కన వసూలు చేయడం పరిఅయిన పద్ధతికాదని, కంచెల కేలం పాటులను వెంటనే రద్దు చేయాలని కోరారు

కొడవలూరు విద్యుచ్ఛక్తి పథకం

త్వరగా పూర్తిచేయించాలని మంత్రికి వినతి

కర్నూలు, ఆగస్టు 24

నెల్లూరుజిల్లా శాసనసభ్యుడు శ్రీ బచ్చావెంకట్టి శంకరయ్యగారు నిన్న మధ్యాహ్నం ఆంధ్ర విద్యుచ్ఛక్తి సరఫరా శాఖా మంత్రి శ్రీ గౌతు లచ్చన్నగారిని కలుసుకొన్నారు కొడవలూరు, ఓటు కూరు, విడవలూరు, ముసిపత్తి గ్రామాలకు 1954 లోనే విద్యుచ్ఛక్తి సరఫరా పథకం మంజూరుచేయబడిందని, 1956 జూన్ నెలలో పూర్తి చేస్తామని చెప్పారని, కాని ఆ విషయమై నోటికీ జారుచేస్తున్నారనీ తెలియజేశారు ఈపథకాన్ని త్వరగా పూర్తిచేయించాలని కోరారు

విద్యుచ్ఛక్తి సరఫరా పథకానికై కేటాయించిన సొమ్ముగాని ఇతర పథకాలకు తరలించినందువల్ల ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారని చెప్పారు ఈ సందర్భంలో కొడవలూరు పంచాయితీబోర్డు చేసిన తీర్మానం ప్రతిని కూడ మంత్రికి అందజేశారు

విద్యుచ్ఛక్తి కన్‌స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు నెల్లూరునుండి సూదూరుకు మార్చడంవల్ల జిల్లాలోని చాల ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులుకలుగుతున్నదనీ, నెల్లూరుజిల్లాకు పంపబడిన సామగ్రిగూడూరునుండి చిత్తూరు జిల్లాకు తరలించబడుతున్నట్లు తెలుస్తున్నదనీ, కనుక ఆఫీసును నెల్లూరుకు మార్చాలని కోరారు

ఈ రెండు విషయాలను గురించి వెంటనే పరిశీలించి చర్య తీసుకొంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

అవినీతికి పాల్పడ్డ ఉద్యోగులు

ఆంధ్ర ప్రభుత్వం శిక్షణచర్య

కర్నూలు, ఆగస్టు 25

అవినీతిగా ప్రవర్తించినందుకు గాను ఒక తహశీల్దారును రాంబేళ్ళ పాటు హెడ్‌క్వార్టర్సు వదలకూడదని తగ్గించివేశారుని, ప్రాంతీయ రవాణా కార్యాలయంలో ఒక హెడ్‌క్లర్కు పాస్తాకు జీతం హెచ్చింపు ఆరు నెలల పాటు ఆపివేయబడిందని ఆంధ్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది

పంచాయితీ ఆఫీసర్ల హోదాలో మార్పు

కర్నూలు, ఆగస్టు 25

సెకండ్‌గ్రేడ్ జిల్లా పంచాయితీ ఆఫీసర్లకు తిరిగి అడిషనల్ జిల్లా పంచాయితీ ఆఫీసర్ల హోదా కల్పిస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఫస్ట్‌గ్రేడ్ జిల్లాపంచాయితీ ఆఫీసరు, అడిషనల్ జిల్లా పంచాయితీ ఆఫీసరు ఒకే ఆఫీసులో పనిచేస్తారు వీరిద్దరు తమ తమ డ్యూటీడిక్షన్‌లోని పంచాయితీల పరిపాలనా బాధ్యతలను నెరవేర్చుతారు ఒకరు పర్యటనలోవున్నప్పుడు ఇంకొకరు కేంద్రంలో వుంటారు

వరద బాధితులకు ప్రభుత్వ సహాయం

కర్నూలు, ఆగస్టు 25

గుంటూరుజిల్లాలో వరదలవల్ల ఇళ్లు నష్టపడిన వ్యక్తులు సహాయార్థం ఆంధ్ర ప్రభుత్వం రు 25,000 లు మంజూరు చేసింది

రాజుకాల్వ గండ్ల పరిశీలన

ఉపముఖ్యమంత్రి హామీ

కర్నూలు, ఆగస్టు 25

రాజుకాల్వకు పడినగండ్లను పరిశీలించే నిమిత్తం తాను సెప్టెంబరు 2వ తేదీ 3 గంటలకు అక్కడికి వస్తానని ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు రేపల్లె తాలూకా అభివృద్ధి సంఘం తరఫు ప్రతినిధులతో చెప్పినట్లు తెలుస్తున్నది

శాసనసభ్యుడు శ్రీ అవసరాల భగవంతరావు కాకుత్స్థ ప్రతినిధి సభ్యులు ఈనెల 22 వ తేదీన శ్రీ సంజీవరెడ్డి, తదితర మంత్రులను కలుసుకొన్నారు రాజు కాల్వకు పడ్డ గండ్లకు శాశ్వత మరమ్మతులు చేయించకపోతే రాగల ప్రమాదాన్ని వివరించారు

పెదలంకపడ్డ ఇసుకతిప్ప తేలిందని తెలియజేశారు రేపల్లె భట్టిప్రోలు, నుంతెవారిపాలెం-రేపల్లె, పిరాట్లంక-మోళ్ళగుంటసింగ్ మధ్యన కాల్వలు త్రవ్వాలని, పిల్లివాగు కాల్వమరమ్మతులు చేయించాలని కోరారు చింతపాటుమండి అదవిపాలెం వరకు వరదలవల్ల పెట్టిపైన్లు నాలుగుమేల ఎకరాలు నాశనమయ్యాయని తెలియజేశారు

ఇటీవల ఒక పోలీసు స్టేషన్‌పై బర్మా విప్లవకారులు దాడిచేసి, పట్టుకుపోయిన 14 మందిని కాల్చి చంపినట్లు తెలుస్తోంది

• • •

ఇంతకుపూర్వం ప్రాగ్‌లో యుగోస్లావ్ రాయబారిగా పనిచేసిన ఇవో లెబ్బోవా యిప్పుడు లండన్‌లో యుగోస్లావ్ రాయబారిగా నియమించబడినట్లు 'టాస్' వార్తా సంస్థ ప్రకటిస్తోంది

వరదలవల్ల ఆరేళ్లలో 287 కోట్లు నష్టం

వెయ్యిమంది మరణించినట్లు శ్రీ కున్వర్‌సేన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

గత ఆరు సంవత్సరాలలోను దేశంలో సంభవించిన వరదల వలన జననష్టం, పశునష్టంకారు 287 కోట్లు నష్టంసంభవించిందని కేంద్ర జల, విద్యుత్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ కున్వర్‌సేన్ నేడు తెలియజేశారు.

ఈ ఆరు సంవత్సరాలలోను రాష్ట్రప్రభుత్వాలు 46 కోట్ల రూపాయలు వెచ్చించాయని అయన తెలియజేశారు

ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ శ్రీ సేన్ ఇంకా ఇలా తెలియజేశారు

1955 లో 36,000 చదరపుమైళ్ళ ప్రాంతం వరదలవల్ల నష్టపడింది సుమారు 1000 మంది మరణించారు పశువులకు సంభవించిన నష్టం రు 26 కోట్లవరకు ఉంటుంది 81 వేల పశువులు వరదల్లో కొట్టుకొనిపోయినవి

ఈ సంవత్సరం ఇంకా వరదసమయం ఆఖరుకాకపోయినా మూడు కోట్ల రూపాయల నష్టం సంభవించినట్లు తెలుస్తోంది చిన్నచిన్నవలలవల్ల ఈసారి ఎక్కువ నష్టాలు సంభవించాయి

ఈ వరద నష్టాలు లేకపోతే జన జాతీయాదాయం 100 కోట్లు పెరిగి వుండేది

1955 లో వరద నివారణకు 107 కోట్లు ఖర్చుచేయడం ప్రత్యక్షంగా గిన ఒక నష్టం ధాతికంగా జరిగిన నష్టాలు, వరద బాధితులకు సహాయం మొదలైనవాటి ద్వారా సగటున 50 కోట్లయినా నష్టపడుతున్నాం

పరోక్షంగా జరిగే నష్టాలుకూడా అనేకం రైల్వేల రాబడులు వరద నష్టాలవల్ల పడిపోతాయి వరదల సహాయంలో అనేకమంది చేసే పనులు లేకుండా ఉండిపోతలని తప్పుతుంది

చైనా, అమెరికా, ఇటలీ తదితర దేశాలలోకూడా వరద సమస్య ఉంది అమెరికాలో గత 28 సంవత్సరాలలో రు 2200 కోట్లు వరదనిరోధక చర్యలకు ఖర్చుపెట్టారు అయినప్పటికీ వరద ప్రమాదాలు తప్పడంలేదు

మన దేశంలోకూడా వరద నివారణ కార్యక్రమాలు ఇప్పుడిప్పుడే కొనసాగుతున్నాయి దీని ప్రాధాన్యతను ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నారు

రైల్వే కార్మికుల పనిగంటలు, విశ్రాంతి

లోక్‌సభలో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

రైల్వే కార్మికుల పనిగంటలు, విశ్రాంతి తదితర సౌకర్యాల గురించిన భారత రైల్వే (సవరణ) బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది ఈ సౌకర్యాలను ఇదివరకే ఎక్కడికక్కడ తీర్పు ప్రకారం అమలు జరుపుతున్నారు కొన్నిరకాల రైల్వే పనివారికి అదనపు పనిని వెలవారీగా లెక్కగట్టడానికి బదులు వార వారం లెక్కించాలన్న ప్రాతిపదికను అధికారులు తిరస్కరించినందుకు ఆంగ్లో-ఇండియన్ సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ విమర్శించారు రైల్వే కార్మికులను దోచుకోనే కలను సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు రైల్వే మంత్రి రైల్వే ఉద్యోగుల మాదు ఏమీ మాట్లాడలేక పోతున్నారని శ్రీ ఆంథోనీ విమర్శించారు

భారత - చైనా దేశాలమధ్య సరాసరి విమానయానం

ఏర్పాటు విషయమై సంప్రతింపులు సాగుతున్నట్లు వెల్లడి

హాంగ్‌కాంగ్, ఆగస్టు 25

చైనా, భారతదేశాలమధ్య సరాసరి విమానయానం ఏర్పాటుకేవిషయమై ప్రస్తుతం ఉభయప్రభుత్వాల మధ్య సంప్రతింపులు సాగుతున్నాయని "ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్" ఉద్యోగి శ్రీ పి మెహతా నేడిక్కడ వెల్లడించారు

అయన ఇవాళే హాంగ్‌కాంగ్ నుంచి ఇక్కడకు వచ్చారు

బస్సు ప్రయాణానికి రేట్ల నిర్ణయం

కర్నూలు, ఆగస్టు 25

మైదాన ప్రాంతాలలో మోటారు ('ఏ' తరగతి) ప్రయాణీకుల కద్దు మైలుకు ఏడున్నర పైసలకు మించకుండా వసూలు చేయాలని ఆంధ్ర గవర్నరు ఇటీవల ఒక ఉత్తర్వు జారీ చేశారు కాని ఎనిమిది మైళ్ల కంటె తక్కువ దూరానికి అయిదణాలకు మించకుండా వసూలు చేసుకోవచ్చు ఇది పట్టణ ప్రాంతాలకు వర్తించదు

ఇప్పుడు - భద్రాచలం-భద్రాచలం, జూపాడుబంగ్లా - ధర్మవరం, జూపాడుబంగ్లా - దుమ్ముగూడెం, భద్రాచలం - పోటాపురం ఏజన్సీ మార్గాలలో మైలుకు పదిన్నర పైసలు వంతున వసూలు చేయవచ్చు ఈ మార్గాలలో ఆరు మైళ్ళ కంటె తక్కువ దూరానికి అయిదణాలకు మించకుండా కాబట్టి కోవచ్చు

మరికొన్ని రేట్లు ఈ విధంగా వుంటాయి తిరుపతి - తిరుపతి కనుమ రోడ్డు తప్ప, తక్కిన కనుమ రోడ్లలో మైలుకు పదహారు పైసలు, నాలుగుమైళ్లకు తిగ్గితే నాలుగణాలకు మించకుండా వసూలు చేసుకోవచ్చు తిరుపతి - తిరుపతి కనుమరోడ్డులో మైలుకు పదహారు పైసలు కాబట్టుకోవచ్చు సిటీసర్వీసులలో మొదటి దశ (మైలు) పన్నెండున్నర పైసలు, తరువాత ప్రతి దశకు ఆరున్నర పైసలు వసూలు చేయవచ్చు ఇవి 'ఏ' తరగతి సంబంధించిన రేట్లు

మోటారు ఎక్స్‌ప్రెస్ రేట్లు

మోటారు ఎక్స్‌ప్రెస్ ('బి' తరగతి) లలో రేట్లు పైరేట్లకు ఒకటిన్నర రెట్లు వుంటాయి ఈ బళ్ళలో ప్రయాణీకులు కందరికీ మంచి వసతి కల్పిస్తే రెండు రెట్లుకూడ వసూలు చేయ నిర్వహించవచ్చు మోటారుఎక్స్‌ప్రెస్ మధ్యయి మైళ్ళ దూరానికి (ఒకదళ) తక్కువ కాని మార్గాలలోనడుస్తుంది కాని ప్రతి ఇరవై మైళ్ళకు ఒకసారి ఆగి అక్కడ ప్రయాణీకులను దింపి, కొత్తవారిని ఎక్కించుకోవచ్చు

మోటారు స్పెషల్ రేట్లు

ఉత్సవాల సందర్భంలో వడి పే మోటార్లకు ప్రత్యేక రేట్లు విధించబడ్డాయి 'ఏ' తరగతి మోటారురేట్లకు ఇవి ఒకటిన్నర రెట్లు వుంటాయి ఇవి 'బి' తరగతికి చెందిన మోటారురేట్లు

మోటారు ప్రయాణీకులు ఒకటిన్నర పైసలకు బదులు, కాని రెండు పైసలకు వుంటు ది

గటి, పెదపూడి బంజరు సాగులపై ఆటంకాలు

తొలగించాలని విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 23

కూర్పు గోదావరిజిల్లా శాసనసభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావు, శ్రీ అల్లూరి వెంకటరాజుగారు రెవెన్యూ మంత్రికి యిటీలు యిక్కడ ఆంధ్ర రెవెన్యూ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు

కొత్తపల్లి శాఖాశాఖ గటి, పెదపూడి బంజరు భూములు అనాదిగా సాగు చేసుకుంటున్న వారికి పట్టాలిచ్చాలనీ, సాగుదార్లపై పెట్టిన కేసులు రద్దుచేసి సాగుకుపెట్టిన ఆటంకాలు తొలగించాలని పై మెమొరాండంలో పేర్కొన్నారు

దీనిపై దర్యాప్తు జరిపి తగుచర్యలు తీసుకుంటానని మంత్రి సమాధానం చెప్పారు

శివాయిలంక

శివాయి లంకను, మూలపల్లి హరిజన సొసైటీకి మంజూరు చేయాలని కోరుతూ శాసనసభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావు, శ్రీ అల్లూరి వెంకటరాజుగారు రెవెన్యూ మంత్రికి యిలో మెమొరాండం సమర్పించారు

మద్రాసుకు 7,000 మరమగ్గాలు

మద్రాసు, ఆగస్టు 25

ఈ రాష్ట్రంలో 5 లక్షల చేనుగ్గాలు వున్నాయి ఇందులో లక్ష 57 వేలు సహకార సంస్థలలో చేరాయి

కట్టే రెండేళ్లల

బొంబాయి రేవు కార్మికుల సమ్మె నిర్ణయం

బొంబాయి, ఆగస్టు 25

తమ కోర్కెలను సెప్టెంబరు 15 లోగా తీర్చకపోయినట్లయితే తాము అక్టోబరు 15 నుండి నిరవధికమైన సమ్మెకు పూనుకొంటామని, 20 వేల మంది రేవు కార్మికులకు సంబంధించిన రెండు సంఘాలు నేడు బొంబాయి పోర్టుట్రస్టుకు నోటీసు నిచ్చాయి

అఖిలభారత రేవు కార్మికసమాఖ్య ఆదేశానుసారం మేము ఈ నిర్ణయం తీసుకున్నామని జీతాలస్కేళ్లను పెంచాలని, రాత్రిపూట పని ఏడుగంటలే వుండాలని, కార్మికులందరికీ అదనపు పనికి ఒకేరకమైన జీతరాటాలు చెల్లించాలని, ఏటా సెలవీకం గ్రాట్యుటీగా ఇవ్వాలని మేము కోరుతున్నారు

కలకత్తాలోకూడా

కలకత్తా, ఆగస్టు 24

కలకత్తా ఓడరేవు గ్రామిక యూనియన్ నాయకత్వానగల రేవు కార్మికులు కోర్కెలను యజమానులు మన్నించకపోతే అక్టోబరు 15 నుండి సమ్మె చేయాలని నిర్ణయించారు

పని పరిస్థితులకు చక్కదిద్దుటం, జీతాలను పెంచటంఅనేవి కార్మికోర్కెలలో ప్రధానమైనవి

కలకత్తారేవు కార్మికులు మొత్తం 40 వేలమంది ఇందులో 81 వేల మంది గ్రామిక యూనియన్ నాయకత్వాన వున్నారు

లండన్ సమావేశంలో స్పెయిన్ చేసిన సూచన ప్రాతిపదికపై సూయెజ్ సమస్యను గురించి సంప్రతింపులు జరపటానికి కైరో నిర్ధంగావున్నారని ఫ్రాంకో పత్రిక 'అర్రిబా' ప్రకటించింది

కృష్ణవరదలకు పెదలంకలో 600 ఎకరాలు నదీపాతం

నష్టపడినవారికి ప్రభుత్వం సత్వరమే తోడ్పడాలని విజ్ఞప్తి

రేపల్లె, ఆగస్టు 24

ఇటీవల వచ్చిన కృష్ణానది వరదలవల్ల 600 ఎకరాలు నదిపాతమై విపరీతంగా నష్టపడిన పెదలంక రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతూ గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి లక్ష్మణ రావుగారు ఈ క్రింది ప్రకటన చేశారు

కృష్ణానది వరదల మూలంగా లంక అగ్రభాగం నదీ గర్భంలో కలిసి గ్రామాలకు విపరీత నష్టం సంభవించింది రేపల్లె తాలూకా కంబుంధించిన చింతపాటు, పెదలంక, పెనర్లంక గ్రామాల్లోని వాస్తవ పరిస్థితులను పరిశీలించుటకు నేను, తాలూకా రైతు కార్యకులు శ్రీ కాట్రగడ్డ వెంకట్రామయ్యగారు యీ నెల 17, 18 తేదీలలో పైగ్రామాల్లో పర్యటించాం రైతు, వ్యవసాయ కూలీలను కలుసుకొని నష్టాన్ని గురించిన సమాచారం సేకరించాం పంటలు వేసిన పొలాలు, పండ్లతోటలు స్వయంగా వెళ్ళి చూచాం నదీ గర్భంలో ప్రతి సంవత్సరం రైతాంగం యొక్క భూములు కలిసిపోతున్నాయని తెలిసింది ఒడ్డుకువెళ్ళి పరిశీలించాం చింతపాటు, పెదలంక, పెనర్లంక గ్రామాల రైతాంగానికి రక్షణ రూపాయల నష్టం వాటిల్లి ఉంటుంది వీటిలోఎక్కువ నష్టపడినది పెదలంక పెదలంకజనాభా 900 మంది రైతాంగానికున్న మొత్తం భూమి 993 ఎకరాలు గ్రామం లో పేద, మధ్యతరగతి రైతాంగం ఎక్కువ వరదలమూలంగాఅయిట్టులో

1949 సంవత్సరములో వచ్చిన భయంకర వరదల మూలంగా నది తూర్పువైపున పెద్దఎత్తున యిసుక దిబ్బలేయటం,పడమటివైపున ప్రవాహవేగం ఎక్కువకావడం ఈ భూములు విపరీతంగా విరిగిపోవడానికి కారణ గత 7 సంవత్సరాలుగా తూర్పునుండి పడమరకు యీ యిసుకదిబ్బ పెరుగుతూనే వుంది నదికి పడమటివైపునయున్న పంటభూములు నదీ ప్రవాహానికి విపరీతంగా విరిగిపోతున్నాయి యిలా విరిగిపోయిన భూమి చాల సారవంతమైనది ఈనాటి ధరలనుబట్టి యకరము కు 3000/- లంటుంది అంటే నదీ గర్భంలో కలిసిపోయిన 575 ఎకరముల భూమి రూ 17 లక్షల 25 వేలం విలువగలది నదికి పడమటి వైపున వ్యవసాయం జరిగి తలదాచుకొంటున్న 40 కొంపలుకూడ కృష్ణానది పొట్టన పెట్టుకొంది ఈ సంవత్సరము వచ్చిన వరదల మూలంగా కు 3000/- లు విలువచేసే 5 ఎకరముల నిమ్మతోటలు, రు 75000/- లు విలువచేసే సారవంతమైన పంట భూములు రైతాంగం కోల్పోయింది

వరదల మూలంగా భూములు పూర్తిగా కోల్పోయిన రైతాంగం కోవా, తెమ్మా కాపర అలమటించిపోతున్నారు 30 రైతు కుటుంబాలకు పెంటు భూములూడా లేదు భూములు కోల్పోయి ఇళ్ళూ వాకిళ్ళను,పశువులను తెగనమ్మి పైప్రాంతాలకు వలసపోయిన ఘటనలున్నాయి ఈ సంవత్సరం వచ్చిన వరదల మూలంగా పర్యూరి సుబ్బారావుగారు 3 ఎకరములు, మల్లిపెద్ది కృష్ణమూర్తిగారు 5 ఎకరములు, మల్లిపెద్ది అచ్చయ్యగారు 3 ఎకరముల పూర్తిగా కోల్పోయారు వీరికి మరో జీవనాధారంలేదు జేజ భక్తుని జాగీరు సవయ్యగారి కమూర్తి కోటయ్యగారి తాలూకు (పెనర్లంక) 6 ఎకరములు నిమ్మతోట నదిలో కలిసిపోయింది

ఇలా నదీపాలయిన భూములు చాల మెరక భూములు వరద 17 అడుగులు వచ్చినా అపుడే నీ యితర భూములకు నష్టం లేకుండా కాపాడేవి ఈ మెరక భూములు నదీగర్భంలో కలిసిపోయిన తర్వాత పెనర్లంక, చింతపాటు, పెదలంక సంబంధించిన గ్రామాల పంట భూములు11½ అ వద్దేపరికి జలమయమయిపోతూవున్నాయి అందువల్ల యీ సంవత్సరం పంటభూముల్లోతక్కువ 4 లక్షలు ఆదాయం నష్టమైంది

ఈ దారుణ వాస్తవ పరిస్థితిని ఆంధ్ర ప్రభుత్వ కమ్యూనిస్టు మంత్రులు శ్రీ కల్లూరి చంద్రమౌళి గారికి, ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి, రేపల్లె తాలూకా కాపుసభ్యులకు రైతు ప్రతినిధులు స్వయంగా తెలియపర్చుకొన్నారు కాని ప్రభుత్వం వీరు మునిగిపోయే రైతాంగానికి గడ్డిపూచ అందించి సహాయపడకపోగా గోరుచుట్టు పైరోకటిపోటు చందాన, భూములు నదీ గర్భాన లీనమైపోతున్నాయని రైతాంగం గగ్గోలుపెడుతున్నా వినిపించుకోవటం లేదు, నదీగర్భంలోయున్న భూములకు యకరము 1 కి రు 7-10-0 శిస్తు, పెన్సులక్రింద ప్రభుత్వంపన్ను వసూలు చేస్తున్నది ఈ నదీగర్భములో యున్న తమ భూములలోని నీటిని యితర భూములకు వినియోగించుకొంటే యకరము 13 రు 10/-ల వరకు నీటి తీరువా విధించుతూన్నది గత 40 సంవత్సరముల నుండి యిలా ప్రభుత్వం శిస్తు వసూలు చేస్తూనే వున్నది ఇలా చెల్లించక పోతే యిండ్లు వాకిళ్ళు, పశువులూ జప్తు చేయటానికి ప్రభుత్వం వెనుకంజ వేయటం లేదు. జీవితం గడువక శ్రీ చేమలపల్లి బుచ్చివెంకయ్య, శ్రీ జేజ భక్తుని వెంకట్రామయ్యగారిలు వలస పోవటం జరిగింది నదీ గర్భములో యున్న భూములకు శిస్తు కట్టలేదని వదరు భూములు వేలాం చేశారు ఇలాగ పైజాం ప్రాంతం వెళ్ళిన 10 రైతుకుటుంబాలు శిస్తు కట్టలేదని వారికి జప్తువారంట్లు పంపినట్లు తెలుస్తూయున్నది ఈక్లిష్టపరిస్థితి నుండి తమకు రక్షణలేదా! అని రైతాంగం ప్రశ్నిస్తూ యున్నది ఈ దారుణ పరిస్థితికి కారణభూతమైన కృష్ణానది ప్రవాహగమనాన్ని పడమటి నుండి తూర్పుకు మళ్ళించే ఏర్పాటు చేయించవలసిందిగా కిరణ్ కుమార్ చెన్నీ ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారికి 1955 సంవత్సరములో పెదలంక గ్రామ రైతాంగం మొత్తంగా మహజరు పంపుకొన్నారు కాని ఫలితం శూన్యం

కాబట్టి రైతు శ్రేయోభిలాషులు, కాపు సభ్యులు, ప్రజాసంస్థలు ఈ విషమ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తెచ్చి, ఈ దిగువ కోర్కెలు సత్వరమే కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను

— రైతాంగం యొక్క భూములు నదీగర్భంలో కలిసిపోకుండా ప్రవాహగమనాన్ని పడమటివుండి తూర్పుకు మళ్ళించాలి అందుకుగాను పెదలంక వద్ద నదికి తూర్పువైపున పెద్దఎత్తున వేసిన యిసుక దిబ్బను డ్రెడ్జర్సు, బుల్‌డోజర్సు ఉపయోగించి తొలగించాలి

— నదీగర్భములో కలిసిపోయిన భూములకు గతంలో వసూలుచేసిన శిస్తు కాకుండా యిప్పటి యకరము 1కి రు 0-4-0 చొప్పున నామమాత్రమైన శిస్తు వసూలుచేయాలి

— భూములుకోల్పోయిన రైతాంగానికి యితరచోట్ల కుటుంబం ఒకటికి 5 ఎకరముల చొప్పున ప్రభుత్వం ఉచితంగా యివ్వాలి

— శిస్తు కట్టలేదని జారీ చేసిన జప్తువారంట్లు రద్దుచేయాలి

— నదీగర్భములో పడిపోయిన యిండ్లకుగాను ఒక్కొక్క వ్యవసాయ కూలీ కుటుంబానికి యిండ్లు కేటాయించుటకు రు 250/- లు మంజూరు చేయాలి

— ఈ సంవత్సరం పూర్తిగా భూములు కోల్పోయిన రైతాంగానికి ఆర్థికసహాయం చేయాలి

జాతీయ వలంటీరు దళం ఏర్పాటుకు బిల్లు

లోక్‌సభ సమావేశంలో చర్చకు రావచ్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 24

ప్రజలకు స్వైక శిక్షణ ఇచ్చే నిమిత్తం జాతీయ వలంటీరు దళాన్ని ఏర్పరచాలని నూరించే బిల్లు లోక్‌సభ సమావేశంలోనే చర్చకురావచ్చు

అసలుతమబిల్లు అజెండాలోవుండగా దాన్ని అకస్మాత్తుగా ఎత్తివేశారు అందు మీద ట శ్రీ హెచ్ వి కామత్ నిరసన తెలిపారు అందుకు పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా జవాబు చెబుతూ సభవారిముందు తగినంత వ్యవధి ఉండదనే ఉద్దేశ్యంతో బిల్లును అజెండా నుంచి తొలగించామన్నారు

అంతట ప్రధానమంత్రి జోక్యం చేసుకొని, బిల్లును అజెండానుంచి తొలగించినందుకు విచారం వ్యక్తపరిచారు సభవారికిఅనుకూలంగా వుంటే ఈ సమావేశంలోనే బిల్లుపై చర్చ జరపవచ్చు నన్నారు

ప్రజలలో క్రమశిక్షణ కల్పించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది 18 - 40 సంవత్సరాల మధ్యనున్న పురుషులంతా బలవంతంగా వలంటీరు దళంలో చేరవచ్చు

చెరకు విస్తీర్ణ నిర్ణయంలో ప్రభుత్వ జాప్యం

చెరకు రైతుల ఆందోళన

విజయవాడ, ఆగస్టు 25

ఆంధ్రరాష్ట్రంలో చెరకు పుష్కలత్తిదాన్ల సంఘ కార్యదర్శి శ్రీ తంగిరాల కృష్ణానంద తిలక్‌గారు యీ దిగువ ప్రకటన చేస్తున్నారు

ఆంధ్రరాష్ట్రంలో రాబోవు సంవత్సరమందు పంచదార మిల్లులకు చెరకు విస్తీర్ణం నిర్ణయిస్తూ ప్రభుత్వం యిప్పటివరకు ప్రకటించలేదు అందు వల్ల రైతులకు ఎరువులుగాని, పెట్టుబడులుగాని యివ్వడం లేదు

ప్రతి సంవత్సరమూ యీ విస్తీర్ణం నిర్ణయించడంలో ఆలస్యమవుతూ, కొన్ని ప్రాంతాలను వుంచడం, కొన్నింటిని తీసివేయడం జరుగుతున్నందున రైతులస్థితి అగమ్యగోచరంగా వుంటున్నది అందుపై రాష్ట్రసంఘం ఆందోళన ఫలితంగా శ్రీటి యస్ వెంకటసుబ్బారెడ్డి కమిటీనిప్రభుత్వము నియమించింది కమిటీ ప్రతిఫ్యాక్టరీ ప్రాంతానికీవెళ్లి రైతులను, యజమానులను సంప్రదించి కొందరు మిల్లు యజమానులు విస్తీర్ణ ప్రకటన చేయవద్దని కోరారు తమ ఇష్టమున్న చోటనుండి, ఇష్టము వచ్చినవారినుండి చెరకు పాంపే మిల్లు యజమానులు అవకాశముకొరకు అట్లా కోరియున్నారు

అందువై రాష్ట్ర సంఘము ప్రతి ఫ్యాక్టరీకి 5 మైళ్ల పరియాలోపు నిర్ణయించమని కోరినది. లేదా గత సాలున చెరకు సప్లయిచేసిన రైతులను రెగ్యులర్ సప్లయిర్సుక్రింద పరిగణించి వారివద్ద చెరకు తీసుకున్న తర్వాత యితర ప్రాంతాల చెరకు తీసుకొనుటకు వుందిదని కూడా కోరింది అట్లేలు ఫారములు తీసుకొనుటు, ఎగ్రిమెంట్లు తీసుకొనుటలో కూడా మిల్లు యజమానులు అనేక అన్యాయములు జరుపుతున్నారు కనుక డిపార్టుమెంటు వారి ద్వారా సైనోచనను అమలు జరిపించమని రాష్ట్రసంఘం కోరింది

గత సంవత్సరం నవంబరులో పని ప్రారంభించిన ఆంధ్రమంగళ ఫ్యాక్టరీ వారు తమ్మే సీజనులో జనవరి వరకు ఫ్యాక్టరీ ప్రారంభించరని తెలుస్తోంది అలా అయితే నవంబరులో నరికిన తోటలు పాడయిపోతాయి కావున ప్రభుత్వమువారు ప్రతిఫ్యాక్టరీ ఏతేదీన పని ప్రారంభించునో, ఏ ఏ ప్రాంతముల చెరకు తీసుకొనునో వివరంగా వెంటనే ప్రకటించవలెను

కెయిరోలో ఇండొనేషియా విదేశాంగ మంత్రి

కైరో, ఆగస్టు 24

సూయెజ్ సమావేశంలోపాల్గొన్న ఇండొనేషియా విదేశాంగ మంత్రి హస్సాన్ అల్దుల్ కని, నేటి రాత్రి లండన్ నుంచి కైరోలో వచ్చారు

ఆయన పత్రికా విశేషములతో మాట్లాడుతూ, తమ ప్రభుత్వ దృక్పథాన్ని వివరించడానికి తాను కైరోలో వచ్చానన్నారు సూయెజ్ కాలువ జాతీయకరణకు ఈజిప్టుకు హక్కుందని తమ ప్రభుత్వం సుస్థిరమైందని, అన్ని దేశాల నౌకలకు ప్రయాణమార్గంగా సూయెజ్‌ని ఈజిప్టు వుంచుతుందనే విశ్వాసం తమకుందని ఆయనన్నారు

లండన్ సమావేశంలో డస్లెస్ పథకాన్ని ఆమోదించిన 17 దేశాల రాజీకి మొగ్గుతానని కూడా అన్నారు అయితే ఆ మాటను వివరించలేదు

ఆసియా ఆఫ్రికా మహాసభకూడా జరగవచ్చునని ఆయన చెప్పారు

లండన్ సమావేశం ఎట్టి ఫలితం లేకుండానే అంతమైందని, అన్నారు

'సీతరగతి రాష్ట్రాల్లో విపురాతత్వ సంపద

రాజ్యసభలో అనధికార బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ ఆగస్టు 24

పురాతత్వ వస్తువుల, చారిత్రక ప్రదేశాల అవశేషాల, చట్టాన్ని సవరిస్తూ కాంగ్రెసు సభ్యుడు శ్రీరఘువీరసింగ్ ప్రతిపాదించిన బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది

'సీ తరగతి రాష్ట్రాలలోని పురాతత్వ సంపద, అవశేషాలను జాతీయ ప్రాధాన్యగల వాటిగా ప్రకటించాలని బిల్లు కోరుతోంది

విద్యాశాఖ డిప్యూటీమంత్రి మాట్లాడుతూ, ఈ బిల్లును ప్రభుత్వం వ్యతిరేకించక పోయినప్పటికీ దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతుందనీ, ప్రభుత్వమే ఇటువంటి బిల్లును తీసుకొని వస్తుందనీ అన్నారు ప్రస్తుత సవరణ బిల్లుపరిక్రమంగా లేదనీ, జాతీయ ప్రాముఖ్యం గలవాటిగా ప్రకటించలేనివి చాలా వున్నాయనీ అన్నారు

సవరణ బిల్లుపై కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త, కాంగ్రెసు సభ్యులు బలరామ్ శ్రీ భూపేష్ మాట్లాడుతూ జాతీయ పోరాటంలో ప్రసిద్ధిపొందిన ప్రాంతాలు, శ్రీ టాగూర్, ఈశ్వరచంద్రవిద్యాసాగర్ మొదలైనవారు నివసించిన గృహాలు, మహాత్మాగాంధి, శ్రీ నెహ్రూ మొదలైన వారున్న జైలు గదులు మొదలైన వాటిని కూడా చారిత్రక ప్రాముఖ్యంగల ప్రాంతాల్లో చేర్చాలన్నారు కొన్ని చారిత్రక ప్రాముఖ్యంగల ప్రదేశాలు, వస్తువులు రాష్ట్రప్రభుత్వాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం వీటిని ప్రభావంగా బాగ్రత్తపరచాలన్నారు ఇందుకు ఒక జాతీయసంఘాన్ని యేర్పాటు చేయాలన్నారు

శ్రీ రఘువీరసింగ్ (కోంకణ్-మధ్య ప్రదేశ్) మాట్లాడుతూ ఈ బిల్లును ఇప్పుడు పరిశీలించకపోతే వచ్చే పదహారు నెలల్లోను సమగ్రమైన బిల్లు వస్తుందనే నమ్మకం లేదన్నారు బిల్లును ఇప్పుడే ఆమోదించడం మంచిదన్నారు కొన్ని సవరణలు ఆమోదించిన పిదప బిల్లును సభవారు ఆమోదించారు లోకసభలో అనధికార బిల్లును ఆమోదించడం ఇదే మొదటిసారి

రేడియో

ఆగస్టు 28 మంగళవారము

విజయవాడ

ఉదయం 7-15 టి ఎస్ రాజరత్నంపిళ్ళై నాదస్వరం, 7-30 మద్రాసుబళే, 12-30 మంత్రప్రశ్నలలో పరిపరముల కనుగైన జంతువులను కి. శేషాతాతారావు 1-05 గీతమంజరి, 1-30 గానసుధ, 2-0 సారంగి, నిలయ విద్వాంసుడు, 2-10 ఆంధ్ర మహాభారతము స్త్రీపాత్ర చిత్రణం (ప్రసంగము) తిమ్మాజక్కుల కోదండరామయ్య, 2-40 సారంగి నిలయ విద్వాంసుడు, 2-50 చారిత్రక ఘట్టములు పానిపట్టులో శిరంగుల మ్రోత (ప్రసంగము) - శ్రీ మూర్తివారాయణమూర్తి, ఉత్తమ స్త్రీలు (జ్ఞాని ప్రసంగము - తుర్లపాటి గోవర్ధనరావు, 5-30 ఎస్ కృష్ణమూర్తి వీణ, 6-15 స్త్రీలు పాంగిన తీపకర్ణ చిత్తూరుజిల్లా(రూపకము), 7-15 పురాణ కాలక్షేపము, 7-30 యామున సంగీతరూపకము, 8-30 ఫిల్మ్‌గీతాలు,9-15 చంద్రకళ(జక్కన విక్రమార్క చరిత్ర) కావ్యపఠనము మహావాది వెంకటరత్నం, 9-30 ఎ ఇ ఆర్ వాద్యబృందము, 10 0 సమాప్తి

మద్రాసు బి

ఉదయం 7-30 ఎస్ ఎస్ మూడి భాగవతర్, 12-0 కార్మికులకు,12-30 మా విద్యార్థులకు, 1-0 గీతమాలిక;1-40 గానసుధ, 2-0సుగమసంగీత్, 2-10 ఆంధ్రమహాభారతము స్త్రీ పాత్ర చిత్రణము ప్రసంగము, తిమ్మాజక్కుల కోదండరామయ్య, 2-40 సారంగి నిలయవిద్వాంసుడు, 2-50 చారిత్రక ఘట్టములు - పానిపట్టులో శిరంగుల మ్రోత (ప్రసంగం) శ్రీ మూర్తివారాయణమూర్తి, ఉత్తమ స్త్రీలు (జ్ఞాని ప్రసంగము తుర్లపాటి గోవర్ధనరావు, 5-30 వయొలిన్, 6-15 వ్యవసాయ గోష్ఠి,శ్రీలపాంగిన తీపకర్ణ చిత్తూరు జిల్లా, 7-15 పురాణకాలక్షేపము, పమ్మి లక్ష్మీనారాయణశాస్త్రి, 7-45 వయొలిన్, 10-0 గానలహరి, 10-30 సమాప్తి

హైద్రాబాద్

ఉదయం 7-15 పి చెల్లప్ప,8-30 ఖయాల్, 8 45 సూర్యహాక్ చేకమ్ - ఫుజల్, గీత్, 12-30 మిలేజులేగాన్, 1-0 కవాలి, 1-10 సాహితీసంపద; 3-45 పాఠశాలలకు (హిందీ, ఉర్దూ); 5-30 సూర్యహాక్ చేకమ్ గీత్, ఫుజల్ 6-30 గీతావళి పి విశ్వనాథం, 7-15 గీతావళి పి విశ్వనాథం, 7-30 ప్రస్తుత విశేషం సమీక్ష (హిందీ) యూత్‌వీర్, 7 45 ఆప్ కా ఫర్మాయిష్, 7-50 సూర్యహాక్ చేకమ్ గీత్,ఫుజల్ 8 0 ఖయాల్, 8-15 సూర్యహాక్ చేకమ్ 8-30 పి చెల్లప్ప, 8-30 రాజాలాసా నాటిక (ఉర్దూ) రచన అర్షల్ ఆలీఖాన్ 10-0 సంగీతరూపకము, ఎమ్. ఆర్ గౌతమ్, 10-30 సమాప్తి

సాహిత్యవారం

8

రెండవ పంచవర్ష ప్రణాళిక- పరిశీలన	
మోటూరు హనుమంతరావు	0 6
రెండవ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలు-ఖనిజ సంపద రవాణాల అభివృద్ధి ముద్ర రాజేశ్వరరావు	0 4
రెండవ పంచవర్ష ప్రణాళికలో భూ సంస్కరణలు	
చలసాని హనుమంతరావు	0 6
రెండవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయకూలీలు	
కుప్పిలి గోవిందయ్య	0 6
రెండవ పంచవర్ష ప్రణాళికలో కార్మిక విధానం	
కె యల్ నరశింహం	0 6
వివాహం, వారసత్వం, స్త్రీలహక్కులు	
ఉప్పల లక్ష్మణరావు	0 6
★	
ఈజిప్టు కంఠంపాటి సత్యనారాయణ	0 4
కాశ్మీర్ ,,	0 8
భారత కమ్యూనిస్టుపార్టీ నాల్గవ మహాసభ రాజకీయ తీర్మానం	0 5
రైతు రంగంలో కర్తవ్యాలు	0 6
జాతీయ పునర్నిర్మాణ సమస్యలు - కమ్యూనిస్టుపార్టీ	0 8
★	
సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 20 వ కాంగ్రెసు డాక్యుమెంట్లు	
కృష్చేవ్ సమర్పించిన కేంద్ర కమిటీ నివేదిక	0 10
యన్ ఎ బుల్గానిన్ నివేదిక	0 5
యం. ఎ. సుస్లోవ్ వుపన్యాసం	0 2
వి. యం. మాలటోవ్ వుపన్యాసం	0 2
జి. ఎం మాలెంకోవ్ వుపన్యాసం	0 2
ఎ ఐ మికోయాన్ వుపన్యాసం	0 3
డి. టి. షెపిలోవ్ వుపన్యాసం	0 2
కేంద్రకమిటీ నివేదికపై 20వ పార్టీ కాంగ్రెసు తీర్మానం	0 4

విశాలాంధ్ర ప్రచురణాలయం

హైద్రాబాద్‌జైళ్లలో మగ్గుతున్న దేశ భక్తుల్ని ప్రభుత్వం విడుదల చేయాలి

హుజూర్‌నగరు బహిరంగసభలో తీర్మానం

హుజూర్‌నగరు, ఆగస్టు 24

ముక్కచెక్కలైన తెలుగుజాతిని ఏకం చేసేందుకు కృషిచేసిన దేశభక్తుల్లో 49 మంది నేటికీ జైళ్ళలో నిర్బంధించబడి ఉన్నారు వీరిని ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో విడుదలచేయాలని హుజూర్‌నగర్ బహిరంగ సభలో తీర్మానించారు

ఈ బహిరంగ సభకు కానమ సభ్యులు శ్రీ బి ధర్మభిక్షం అధ్యక్షత వహించారు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు సభలో ప్రసంగించారు

విశాలాంధ్ర విజయం గురించి అభివర్ణిస్తూ తొమ్మిదవ పాటను శ్రీ టి రామాంజనేయులుగారు సభలో వినిపించారు

తొలుత నల్లగొండజిల్లా కమ్యూనిస్టు నాయకులు, కానమ సభ్యులు అయిన శ్రీ రంచర్లపల్లి చినవెంకట్రామారావుగారు హైద్రాబాద్ కానమ సభలో ప్రంటు సభ్యులు చేసిన కృషిని వివరించారు ఆ కృషి పాత్రధారులు, ధూపసంస్కరణలు, రైతులపై అదనపు పన్నుల విధింపు మున్నగు సందర్భాల్లో ప్రభుత్వం తన మన్న మెజారిటీని ఉపయోగించి ప్రంటు సభ్యులుచేసిన సూచనలను పిడించిన ఉదంతాన్ని వివరించారు

రాజేశ్వరరావుగారి ప్రసంగం

తర్వాత ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు ప్రసంగిస్తూ రెండు నెలలలో ముక్కోటి ప్రజల తమ చిరకాలవాంఛితమైన విశాలాంధ్ర ఏర్పడ్డంకోసం పోరాడుతున్న పరిస్థితులలో ఈ బహిరంగసభ జరుపుకుంటున్నామని గుర్తుచేశారు విశాలాంధ్రను సాధించుకోడం తెలంగాణాతో పురోభివృద్ధికి అత్యంత ముఖ్య విజయమని, విశాలాంధ్ర నిర్మాణంమూలంగా కృష్ణా, గోదావరి నదులమీద ఆనకట్టలు నిర్మించుకోవడం కుదురుతున్నదని, తెలంగాణకోసంకూడా ఒక ప్రభుత్వం క్రిందికి రావడంవల్ల తెలంగాణాన్ని సస్యశ్యామలం చేసుకోవడం సాధ్యమవుతుందని అన్నారు

కాంగ్రెసు - కమ్యూనిస్టు పార్టీల పొలిటికల్ ఒకటేనని కొందరు ప్రచారం చేస్తున్న విషయాన్ని ప్రస్తావించి, కాంగ్రెస్ సోషలిజాన్ని అంగీకరించటంతోనే సరిపోతే దన్నారు దానిని అమలు జరిపే దగ్గర వారిపోకడ వేరుగా వుండన్నారు భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ దాదాపు 30 సంవత్సరాలుగా సోషలిజాన్ని గురించి ప్రచారం చేస్తూ వచ్చిందనీ, ఆరోజుల్లో కాంగ్రెసు సోషలిజాన్ని అపహాస్య చేసేదనీ, ఈ నాటికైనా సోషలిజాన్ని కాంగ్రెసు మూర్తప్రాయంగా అంగీకరించినందుకు చాల సంతోషమని అన్నారు

ప్లానింగ్ కమిషను సూచనలను కూడా నిరాకరించుతున్న ఆంధ్ర ప్రభుత్వ ధూపసంస్కరణల స్వరూపాన్ని వివరించారు. తెలంగాణాలో ధూపసంస్కరణలను చట్టంలో ఉన్నట్టుగా అమలు జరపమని కమ్యూనిస్టుపార్టీ కోరుతూందన్నారు

ఇంకా ఇలా అన్నారు

రెండవ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలను నెలకొల్పడాన్ని కమ్యూనిస్టుపార్టీ అభినందిస్తుంది. కాని యీ ప్రణాళికను అమలు జరిపేపద్ధతి మాత్రం ప్రజావ్యతిరేకంగా వుంది ప్రజలకు సౌకర్యాలు కలిగించి, వారు పోయాగలిగినంత పన్నులు వేయడానికే మేము వ్యతిరేకం కాదు జమీందారులకు పట్టపరిహారాలు, సబ్సిడీలకోట్లాది రూపాయలు చెల్లించి తున్నారు. విశేషాలకు లాభాలు ఎగుమతి అవుతూనే వున్నాయి అమ్మకపు పన్ను ఎగేస్తూవుంటే దానిని కూడా అరికట్టడంలేదు. ఇవన్నీ చేయకుండా రెండవపంచవర్షీ ప్రణాళికలో సంప్రజలమీద పన్ను ఈ వేయడాన్ని కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకించుతుంది కాంగ్రెసు ప్రభుత్వాలు చెబుతున్న దానికి చేస్తున్నదానికి మధ్య పొత్తు లేదు కాంగ్రెస్‌లో కొందరు ప్రభుత్వ పాలసీలను ప్రతిఘటించుతున్నారు మొన్న జరిగిన విశాలాంధ్ర ఉద్యమంలో వారంతా మాతో సహకరించి పని చేశారు ఏకాభిప్రాయాలున్న అనేక విషయాలలో అందరం కలసి పనిచేయడానికి అవకాశాలున్నాయి దేశాభివృద్ధికి అలా కలసి కృషి చేయడంలో మాతో సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామని రాజేశ్వరరావుగారు ప్రసంగించారు

పార్టీ విధి

మచిలీపట్నం, ఆగస్టు 20

కృష్ణా జిల్లా మధిరతాలూకా మదుపల్లి గ్రామం అ శ్రీ కేసా ముత్యాలుగారు తమ వివాహ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీకి రు. 5/- విరాళంగా ఇచ్చారు

అనంతపురం

అనంతపురంలో శ్రీ ఎర్రగుడి తిమ్మన్నగారు, తమ కూతురు వివాహ సందర్భములో కమ్యూనిస్టు పార్టీకి రు 10/- లు విరాళంగా యిచ్చారు

ఢిల్లీలోని ఆర్ కె సినిమాహాలుపక్కన తేలిన జడ కాంబులకు ఇద్దరికి అక్కడే చచ్చిపోయారు మొన్నదు హాస్పిటల్‌లో మరణించారు

విజయవాడమునిసిపాలిటీ టెండరు నోటీసు

ఈ క్రింది జాబితాని సప్లయి చేయుటకు, నిర్ణీత ఫారములలో టెండర్లు తి 5—9—56 తేది సా॥ గం 4 లకు లోగానాని అందేటట్టు ముందుగా గానీ యీ క్రింది వారి కండువట్లు కోరబడుచున్నది అవేరోజు సా॥ గం॥ 4-30 లకు యీ క్రింది వారిచే మునిసిపల్ ఆఫీసులో టెండర్లు తెరవబడును అందిన టెండరు నామోదించుట లేక తిరస్కరించుట లేక అన్నింటిని కారణము తెలియజేయక నిరాకరించుటకు మునిసిపల్ కౌన్సిల్ అధికారం కలదు ఈ క్రింది జాబితా కొదువగా చూపిన పక్షమున మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి 1—9—56 తేది సా॥ గం॥ 4 వరకు టెండరు ఫారములు పొందవచ్చును. మునిసిపల్ ఇంజనీరు ఆఫీసుకు పనిచేయుశాలలలో ఎప్పుడైనా వచ్చి కాంట్రాక్టు జాగ్రత్తలు చూడవచ్చును.

క్రమసం	పని పేరు	టెండరు ఫారం ధర	డిపాజిట్	టెండరు ఫీజు	టెండరు తేదీ
1.	ట్రాక్టర్ల సప్లయి	రు. 10,000	500	—	తి 1-8
2	ట్రాయిలర్ల సప్లయి	5000	250	—	3-9-6
3	అస్ఫాల్ట్(టిటుమెన్)మిక్చర్ సప్లయి	16,000	800	—	5-9-8

మునిసిపల్ ఆఫీసు, 24-8-56

పై గుడి రెడ్డి
కమీషనర్ అండ్ చైర్మన్ ఆఫీసర్

అన్ని రాష్ట్రాలతోపాటు ఆంధ్రలో ఎన్నికలు

***

జరపాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జె. వి. కె. వల్లభరావుగారి వివరణ

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 25

మొట్టమొదటిసారిగా యావదాంధ్ర దేశం ఒకే రాష్ట్రంగా ఏర్పడుతున్న ఫలితంగా ఆంధ్రలో నూతనపరిస్థితి ఏర్పడుతుందనీ, అందువలన తతిమ్మా భారతదేశ మంతటితో పాటు ఆంధ్రప్రాంతంలో కూడా సాధారణఎన్నికలు జరపడం అవసరమని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జె. వి. కె. వల్లభరావుగారు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాల బిల్లుపై నేడు రాజ్యసభలో క్లాజువారీచర్చ జరుగుతున్న సందర్భంలో శ్రీ జె వి కె వల్లభరావుగారు విశాలాంధ్ర అంతటికీ ఎన్నికలు జరపాలన్న తన సవరణను ప్రతిపాదించుకూ యిలా ప్రసంగించారు

"వచ్చే జనరల్ ఎన్నికల్లో తతిమ్మా భారతదేశ మంతటితోపాటు రెండు కొత్త ఆంధ్రులకుకూడా తమ మాకన ప్రతినిధులను ఎన్నుకొనే అవకాశం యివ్వాలని మాత్రమే మా పార్టీ కోరుతున్నది మా పార్టీ కోరుతున్నది ప్రజా తంత్రయుతమైనదేగాక న్యాయ సమ్మతమైనదని నేను స్పష్టం చేయదలచాను

రెండు సంవత్సరాలలోనే మళ్లా ఎన్నికలు జరపడం అవసర వ్యయ ప్రయాసని ప్రభుత్వం చెప్తున్న సాకుకు ఏమాత్రం అర్థం లేదు ఎందుకల్లనంటే, ఆంధ్ర ప్రాంతంలో ఎలాగో పోలింగ్ స్టేషన్లకు వెళ్లడం తప్పదు కాబట్టి రాజకీయపార్టీలు పార్లమెంటు ఎన్నికల కోసమైనా ప్రచారం చేయక తప్పదు. పార్లమెంటు ఎన్నికల ఏర్పాట్లకోసం ప్రభుత్వం ఎలాగో డబ్బులు ఖర్చు పెట్టకలసి వుంది. ఎన్నికల ఏర్పాట్లు చేయకలసి వుంది. యుద్ధ పరిస్థితి ఇది అయినప్పుడు ప్రజలకుగాని, ప్రభుత్వానికిగాని ఈ రాష్ట్రానికి ఎన్నికలను జరపడంకలన అదనంగా వ్యయప్రయాస లేమిటో ఎవరికీ బోధపడటంలేదు

అట్టేయాత్తే ఎన్నికల ఫలితాలను గురించి ప్రభుత్వం కొద్దిగా భయపడుతున్నట్లున్నది ఎన్నికల అభ్యంతరం చెప్పడానికి ఈ భయం తప్ప మరేమీ కారణం ఏమాత్రం కనబడటంలేదు."

ఆ తరువాత శ్రీ వల్లభరావుగారు తన పార్టీ ఎన్నికలను జరపాలని ప్రత్యేకంగా ఎందుకని పట్టుబడుతున్నదో వివరించుతూ యిలా చెప్పారు

"మూతన శాసనం ఏర్పడటంతో మూతన పరిస్థితి ఏర్పడబోతున్నది ప్రజలను మూతన సమస్యలు ఎదుర్కొనబోతున్నాయి వీటన్నింటిపై ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం కావలసివుంది.

ప్రధానంగా మనముందు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక వుంది ఆంధ్రకు సంబంధించినంతవరకూ పంచవర్ష ప్రణాళికలో పొందు పరచబడిన విషయాలపై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేయకలసి వుంది అదేగాక రాష్ట్రాశాసనసభ ఎన్నికల్లోనే ప్రజలు తమను ఎదుర్కొనే సమస్యలపైకూడ తీర్పును కూడాగాయివ్వడానికి వీలవుతుంది పార్లమెంటు కేశానికంతటికీ సంబంధించనది గాబట్టి ఇది సాధ్యంకాదు

మరో ముఖ్య విషయాన్ని గురించి ఆంధ్రప్రజలు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా ప్రకటించకలసివుంది అదేమంటే భూసంస్కరణలపై ఆంధ్ర ముఖ్యమంత్రి అనుసరించుకున్న విధానం ప్రతిపక్షాల్లోనేగాక కాంగ్రెసు పార్టీలోకూడా అసంతృప్తిని కలిగించింది ఇలాంటి పరిస్థితులలో అతిముఖ్యమైన భూసంస్కరణలపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని వారి అభిమతాని కనుగుణ్యంగా సమస్యను పరిష్కరించుకోవలసి వుంది.

నేను ఉపన్యసించిన ఈ అంశాలతో ఆంధ్ర కాంగ్రెసుపార్టీ నాయకత్వంలోని ఒక భాగంతోసహా చెప్పుకుంటి ప్రజాతంత్ర శక్తులు కాంగ్రెసువాదులు వీటిని విస్తృతమైన ప్రజాభిప్రాయంగా రూపొందించడానికి కృషిచేయగలరని నేను దృఢంగా నమ్మకలను"

భూసంస్కరణల సమస్యపై కాంగ్రెసులో అభిప్రాయ భేదాలున్నాయని శ్రీ వల్లభరావుగారు చెప్పడంతో సభలోవున్న ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అబ్బూరి సత్యనారాయణరాజు కొంత కలవరపడి, సవరణను వ్యతిరేకించడానికి లేచారు ఆంధ్రలో కాంగ్రెసుకు ప్రజల అండదండలు బాగానే వున్నాయనీ, తన అంతరంగికి సమస్యల పరిష్కారానికి కాంగ్రెసుకు కమ్యూనిస్టు పార్టీ సహాయం అవసరంలేదనీ ఆయనన్నారు

ఆ తరువాత శ్రీ వల్లభరావుగారి సవరణ వోటుకు పెట్టగా వీగిపోయింది

హైద్రాబాదులో గృహవసతి

ఏర్పాట్లు చూడ్డానికి ఆంధ్ర ప్రభుత్వ ఉద్యోగి నియామకం

కర్నూలు, ఆగస్టు 25

హైద్రాబాద్‌లో గృహవసతులను చూపేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నియమించనున్న ఉద్యోగితో కలిసి పనిచేయడానికి ఆంధ్రప్రభుత్వం అభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ సి నరసింహంగారిని హైద్రాబాద్ పంపుతున్నది

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వకార్యాలయాలకు, సిబ్బందికి, కాబోయే సభ్యులకు వసతిని ఏర్పాటు చేయడం ఈ ఇద్దరు ఉద్యోగుల బాధ్యతగా వుంటుంది

ఇదివరలో ఆంధ్ర ప్రభుత్వం తరపున హైద్రాబాద్‌లో ఉద్యోగిగా పనిచేసిన శ్రీ టి సి వెంకట రమణరావుగారు ఇటీవల హఠాత్తుగా మరణించినవిషయం పాఠకులకు విదితమే

భర్గపురంలోని టెక్నాలజీ సంస్థ

జాతీయ ప్రాముఖ్యంగల సంస్థగా ప్రకటించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

భర్గపురంలోని టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌ను జాతీయ ప్రాముఖ్యంగల సంస్థగా ప్రకటించే బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది

విద్యాశాఖ డిప్యూటీమంత్రి శ్రీ మహమ్మద్ దాస్ బిల్లును ప్రవేశపెట్టారు ఆ సంస్థ పరిపాలన నిర్వహణకు ఏర్పరిచే బోర్డులో ఇద్దరుచదువు ముగ్గురు పార్లమెంట్ సభ్యులుండాలన్న ఒక సవరణకు ఆయన అంగీకరించారు.

బిల్లుపై జరిగిన చర్చలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి బి విఠలరావు మాట్లాడుతూ, అఖిలభారత పాంతీయ విద్యాబోర్డులలో కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు

పరిపాలనా నిర్వహణ బోర్డులో అధ్యాపకుల తరఫున ఒక ప్రతినిధిని తీసుకోవాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎన్ బి చౌదరి ప్రతిపాదించిన సవరణను సభ తిరస్కరించింది

ముద్రణ, పుస్తకాల రిజిస్ట్రేషన్ ఆక్టు

కర్నూలు, ఆగస్టు 25

1955 ముద్రణ, పుస్తకాల రిజిస్ట్రేషన్ ఆక్టు 1956 జూలై 1 వ తేదీ నుండి అమలులోకి రాగలదని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది

కరీంనగర్ తాలూకాలో పునాస పంటల శిస్తు

మాఫీ ఇవ్వాలని విజ్ఞప్తి

కరీంనగర్, ఆగస్టు 22

అతివృష్టి మూలంగా ఈసంవత్సరం పునాసపంటలు పూర్తిగా నాశనమై పోయాయని, అందువేత పునాసపంటల శిస్తు మాఫీ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని హైద్రాబాదు ప్రభుత్వాన్ని కోరుతూ కరీంనగర్ తాలూకా రైతుసంఘం తీర్మానించింది

ఈ సమావేశం మొత్తం శ్రీ గోపాల రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది

సుల్తానాబాదు తాలూకా కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

సుల్తానాబాదు తాలూకాలో అతివృష్టి మూలంగా రైతాంగం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితికి ఈ నెల 17 వ తేదీన పెద్దపల్లిలో సమావేశమైన తాలూకా కమ్యూనిస్టు కమిటీ తన ఆందోళనను వెలిబుచ్చింది ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో రాజకీయ వైశీలందరినీ విడుదల చేయాలని హైద్రాబాదు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది

సోషలిస్టు దేశాల శాస్త్రవేత్తల సభ

సూర్యరశ్మి ప్రసారం గురించిన పరిశోధనల సమన్వయంకోసం

మాస్కో, ఆగస్టు 25

సూర్యరశ్మి ప్రసారంవల్ల వాతావరణంలో తస్తున్న మార్పులను గురించి సమన్వయ పరిశోధనలు సాగించే విషయమై చర్చించేందుకు పది సోషలిస్టు దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు త్వరలో సమావేశమయ్యారు

బల్గేరియా, హంగరీ, తూర్పుజర్మనీ, పోలాండ్, రుమేనియా, చెకోస్లావేకియా, యుగోస్లావియా దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు ఆ సమావేశంలో పాల్గొంటున్నారు

ఈ దేశాలన్నింటిలోను సాగించే పరిశోధనలు ఎప్పటికప్పుడు టెలిటైప్, రేడియో టెలిగ్రాఫ్, రేడియో టెలిఫోన్, ప్రసార పాత్రికాలు మున్నగువాటి ద్వారా సమన్వయించబడుతుంటాయని తెలుస్తోంది

గ్రీస్, రుమేనియాదేశాల మధ్య తిరిగి దౌత్యసంబంధాలు నెలకొన్నవని ఏథెన్స్‌లో అధికారికంగా ప్రకటించారు

పుట్లూరు, యాడికి ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి

సరఫరా చేయాలని తాడిపత్రి తాలూకా కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

చీపులబావుపల్లె, ఆగస్టు 21

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఇటీవల చీపులబావు పల్లెలో శ్రీ వి కె అనిశారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది.

తిరిగింత అదాయంరాదనేసాకుతో పుట్లూరు - యాడికి ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సప్లయిచేయ నిరాకరిస్తున్న ప్రభుత్వ చర్యను నిరసిస్తూ తక్షణం యీప్రాంతాలలోవిద్యుచ్ఛక్తి ఏర్పాటు చేయాలని కోరుతూ సభలో తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సందర్భంలో హైదరాబాదు జైళ్ళలో నున్న రాజకీయపైదీలందరినీ విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ మరొక తీర్మానం చేశారు

అహమదాబాద్ ప్రజలపై జరిగిన కాల్పులను గురించి నిష్పాక్షిక విచారణ జరిపి అందుకు బాధ్యులైనవారిని శిక్షించాలనీ, మహారాష్ట్ర నిర్మాణాన్ని ప్రభుత్వం అంగీకరించాలనీ కోరారు

ఆహార ధాన్యాల ధరలు ఆకాశాన్నంటిపోతున్నదనీ, చౌకడిపోలు ఏర్పర్చి, సరసమైన ధరలకు సరఫరా చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు

భూసంస్కరణ అచట్టాన్ని కాయిదాచేయకుండా కేంద్ర ప్లానింగ్ కమిషన్ సూచించిన గరిష్ఠపరిమితిని ఆధారంగాతీసుకొని, మిగులుభూమిని పేదలకు పంచాలనీ, ప్రభుత్వాన్ని కోరారు.

కూలీలకు కనీసం జీతం చెల్లించడానికి తగిన ప్రభుత్వాన్ని అభినందించారు

యాడికిఫిర్కా సర్వసభ్యసభ

అనంతపురంజిల్లా యాడికిఫిర్కా కమ్యూనిస్టు సర్వసభ్య సమావేశం యిటీవల యాడికిలో జరిగింది శ్రీ వి భక్తవత్సలంగారు అధ్యక్షత వహించారు ఫిర్కాలోని 13 గ్రామాల నుండి 81 మంది సభ్యులు సభకు హాజరయ్యారు రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ రాజకీయాలను వివరించారు.

నందికోట ప్రాంతీయ కమ్యూనిస్టు సర్వసభ్య సభ

అనంతపురంజిల్లా ధర్మవరం తాలూకా నందికోట ప్రాంతీయ కమ్యూనిస్టు సర్వసభ్యసమావేశం ఇటీవల పిచ్చిరెడ్డి కొట్టాలలో జరిగింది చర్చల అనంతరం కిసాయిజమాధూముల పంపిణీ త్వరలో జరగాలనీ, ఆ భూములకు పట్టాలు యిచ్చుటలో జరుగుతున్న అక్రమాలను పై అధికారులు, ప్రభుత్వము అరికట్టాలనీ, కూలీలకు కనీసం జీతం చెల్లించడానికి తగిన ప్రభుత్వాన్ని అభినందించారు

రాష్ట్రాల బిల్లు ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

ఆమోదించబడిన తరువాత సరిహద్దు రేఖలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏదో ఒక ఏర్పాటును చేయాలని కోరారు

కమిషన్‌పై విమర్శనలకు కుంజ్రూ జవాబు

చార్టర్ కుంజ్రూ (స్వతంత్ర)మాట్లాడుతూ చర్చ సందర్భంలో బొంబాయి సమస్యపై రాష్ట్రాలకమిషన్ నిర్దేశపై వచ్చిన విమర్శనలకు జవాబిచ్చారు

బొంబాయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడరాదని కమిషన్ తన స్పష్టమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చినదని ఆయన చెప్పాడు ఇందుకోసం ఆయన కమిషన్ నివేదికలో అందుకు సంబంధించిన భాగాలను చదివి వినిపించారు

బొంబాయిని ప్రత్యేకించ రాదని వాదించినతరువాత కమిషన్ రెండు మూడ్గాలను సూచించిందన్నారు ఒకటి మహారాష్ట్రి, గుజరాతీలకు భాషారాష్ట్రాలు అలా నిర్ణయించిన పక్షంలో బొంబాయినగరం మహారాష్ట్రకు వెళ్లాలనేది కమిషన్ అభిప్రాయమన్నారు రెండు ద్విభాషా రాష్ట్రం ప్రభుత్వం రెండోసూచనను తిరస్కరించిన తరువాత మొదటిసూచనను అంగీకరించి పూడలపేందన్నారు అలాగాక బొంబాయిని ప్రత్యేక రాష్ట్రంగా చేయడానికి, కేంద్ర పాలిత ప్రాంతంగా చేయడానికి యత్నించి ప్రభుత్వం గందరగోళ పరిస్థితులను ఏర్పరచిందన్నారు

బిల్లు ప్రథమ పఠనంపై జరిగిన చర్చకుసమాధానాలు మంత్రియిచ్చిన సమాధానం చూస్తే బొంబాయి సమస్యపై కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికివచ్చినట్లే కనబడేలేదని చార్టర్ కుంజ్రూ అన్నారు

శ్రీ కిషన్‌చంద్ (ప్రసో-హైద్రాబాద్) మాట్లాడుతూ యిప్పుడు ద్విభాషా రాష్ట్రం ఏర్పడుతున్నా, ఆ తరువాతనైనా సంయుక్త మహారాష్ట్ర, మహాగుజరాత్ రాష్ట్రాలు కేంద్రపాలితగా ఏర్పడతాయనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

మరికొందరు సభ్యులు మాట్లాడిన తరువాత చర్చకు జవాబు వ్యవహారాలమంత్రి పండితపంత్ సమాధానం చెప్తూ బొంబాయి ద్విభాషారాష్ట్రి నిర్ణయం కేంద్రంలో నూటికి 90 మందికి ఆమోదకరంగా వున్నదనీ, అందువలన ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఎవరూ తప్పుపట్టడానికి వీలులేదని అన్నారు

పార్లమెంటు నిర్ణయాన్ని ఆమోదించవలసిందిగా ఆయన గుజరాతీ ప్రజలకు విజ్ఞప్తిచేశారు

సరిహద్దుల విషయంలో ఇంకా తగాదా పడటం అవసరమని, ప్రజలందరూ అన్నీ సద్దుబాటు కావలనని పండిత పంత్ అంటూ ఏదైనా ప్రత్యేక పరిస్థితి ఏర్పడితే అప్పుడు ప్రభుత్వం దానిని పరిశీలించి పరిష్కరించగలదన్నారు

ఇంతేకుండుని రాష్ట్రాలకు రాజధానులుగా వుండి కొంత ప్రాముఖ్యతను గడించుకున్న పట్టణాలు, నగరాలు రాష్ట్రాల పునర్నిర్మాణ ఫలితంగా తమ ప్రాధాన్యతను కోల్పోతాయని భావించరాదన్నారు కాగా పూర్తిగా ఈసందర్భంలో ప్రత్యేకంగా ప్రాముఖ్యత నివ్వవలసివున్నదన్నారు

శ్రీ పండితపంత్ ప్రసంగం అనంతరం బహుభాషాశాల మధ్య రాష్ట్రాల బిల్లును రాజ్యసభ ఆమోదించింది

వైశాఖ ప్రభుత్వం విడుదల చేసిన జపాను యుద్ధఖైదీలను స్వదేశానికి తీసుకొనిపోవటానికి జపాను ఓడ ఒకటి టోక్యోనుండి సమీపంలోని ఓడ రేవుకు చేరింది ఇక వైశాఖలో జపాను యుద్ధ ఖైదీలనేవారు లేరు

పండిట్ సుందరలాల్ ఆంధ్రదేశ పర్యటన

సెప్టెంబరు 8 నుంచి వారంరోజులపాటు

విజయవాడ, ఆగస్టు 25

అఖిల భారత శాంతి సమితి ఉపాధ్యక్షులు, గాంధీ అనుచరులలో ప్రముఖులైన పండిట్ సుందరలాల్ శాంతిసమితి ఆశయాల ప్రచారానికై, ఆంధ్రదేశంలో సెప్టెంబరు తొలి తేదీ నుండి వారంరోజులు పర్యటిస్తారు

నవంబరులో జరగబోయే అఖిల భారత శాంతి మహాసభ సన్నాహాలకు తోడ్పడేటందుకు ఆంధ్రలో జరిగే జిల్లా మహాసభలకు హాజరవుతారు ఆంధ్రలో వివిధ రాజకీయ వర్గాలను, ప్రముఖులను కలుసుకుని శాంతి కృషిని బలపరిచేలా చేయటకు, వారి సహకారాన్ని అర్థిస్తారు

పండిట్ సుందరలాల్ పర్యటనను జయప్రదం చేయటకు శాంతి కాముకులంతా తోడ్పడాలని ఆంధ్ర శాంతి సమితి కార్యదర్శి శ్రీ వై కాళోటయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

అఖిలభారత శాంతిసమితి బ్యూరో సమావేశం

ఆగస్టు 30- సెప్టెంబరు 2 మధ్య

విజయవాడ, ఆగస్టు 25

అఖిలభారత శాంతిసమితి బ్యూరో సమావేశం ఆగస్టు 30నుండి సెప్టెంబరు 2 వ తేదీ వరకు జరుగనున్నది ఈ సమావేశంలో నిరాయుధీకరణ, సూయజ్, గోవా సమస్యల పరిష్కారానికి శాంతిసమితి దృక్పథం నిర్ణయించటం, ప్రపంచ శాంతిస్థాపనకు వివిధ రాజకీయ దృక్పథాలు కలవారంతా సమైక్యంగా కృషిచేయగల పద్ధతులు ఆలోచించటం, నవంబరులో అఖిలభారత శాంతి మహాసభ జరపడం మొదలైన విషయాలు చర్చిస్తారు

ఈ సమావేశంలో పాల్గొనేందుకు, ఆంధ్రనుండి చార్టర్ ఉప్పుల లక్ష్మణరావు, ఆంధ్ర శాంతి సమితి ప్రధానకార్యదర్శి వై కాళోటయ్యగార్లు నేడే తిరిగి బయలుదేరారు

భారతదేశ పథకం నాజర్‌కి సమర్పణ

కైరో, ఆగస్టు 25

ఈజిప్ట్ అధ్యక్షుడు నాజర్‌కు నేడు భారతరాయబారి అలీ యావర్ జంగ్ కలుసుకుని, సూయజ్ సమస్యపై లండన్ సమావేశంలో భారత ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాన్ని అందజేశారు

ఆతరువాత ఇండోనేషియా విదేశాంగమంత్రి అబ్దుల్ ఖనీ నాజర్‌ని కలుసుకుని, మాస్కోనాడు పోయినవారం నాడు అబ్దుల్ ఖనీ జకార్తా వెడతారని సూయజ్ జాతీయకరణ తర్వాత విప్లవ సైన్యాధ్యక్షత కార్యాలయంలో మకాంపెట్టిన నాజర్ నేడు అధ్యక్షుని భవనానికి తిరిగి వచ్చారు

సూయజ్ సమావేశం జరుగుతున్న కాలంలో లండన్‌లో నాజర్ ప్రత్యేక ప్రతినిధిగా వున్న అలీ సాబ్రీ నేడు కైరో మీదుగా కైరోకు బయలుదేరారు

విడు కాశ్మీర్ కమిటీని నాజర్ కలుసుకుంటాడో లేదో తనకు తెలియదని సాబ్రీ అన్నారు

అరబ్ లీగ్ సమావేశం

సూయజ్ సమస్య తాజాపరిస్థితి గురించి చర్చించే నిమిత్తం

కైరో, ఆగస్టు 25

లండన్ సమావేశం ముగిసినతర్వాత సూయజ్ పరిస్థితిలో వచ్చిన పరిణామాలను గురించి చర్చించేందుకు అరబ్ లీగ్ రాజకీయసంఘాన్ని త్వరలో సమావేశపర్చటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అరబ్‌లీగ్ వర్గాల ద్వారా నేడిక్కడ తెలియవస్తున్నది

శత్రు దేశాలనుంచి దిగుమతుల బహిష్కరణ

ఈజిప్ట్ ప్రజాపోరాట సమితి పిలుపు

కైరో, ఆగస్టు 25

ఈజిప్ట్ పట్ల శత్రుత్వ వైఖరిని అవలంబిస్తున్న దేశాలనుంచి వస్తువుల దిగుమతులను బహిష్కరించాలని "ఈజిప్ట్ ప్రజాపోరాట సమితి" నేడు పిలుపు నిచ్చింది ఈజిప్ట్‌దేశం ఆర్థికంగా స్వయంపోషకం అయ్యేటట్లు చేసేందుకు దేశంలోని ప్రతి పౌరుడు తన సొంత ఆదాయంలో నూటికి 1 నుంచి 12 వంతుల వరకు ప్రభుత్వానికి విరాళంగా యివ్వాలని ఆ సంఘం ప్రజలకు విజ్ఞప్తి చేసింది

కైరో విశ్వవిద్యాలయంలోని విజ్ఞానశాస్త్ర శాఖాధిపతియైన అబ్దుల్ హాలీమ్ మంతాస్సర్ ఆ సంఘానికి నాయకత్వం వహిస్తున్నారు

18 వ అఖిల భారత కంటివైద్యుల మహాసభ బెంగుళూరులో 1957 ఫిబ్రవరి 21 నుంచి జరుగుతుంది

క్రుశ్చేవ్ హెచ్చరికకు ఈజిప్టుపత్రికల హర్షం

ఈజిప్ట్ రక్షణకు వాలంటీర్లుగా వస్తామని జర్మన్ల వాగ్దానం?

కైరో, ఆగస్టు 25

పశ్చిమరాజ్యాలు కనుక ఈజిప్ట్‌పై దాడిచేస్తే, అరబ్ ప్రపంచానికి బాసటగా ప్రపంచ ప్రజానీకం నిలబడుతుందని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి క్రుశ్చేవ్ చేసిన హెచ్చరికను ఈజిప్ట్ పత్రికలన్నీ నేడు పతాక శీర్షికలలో ప్రకటించాయి పశ్చిమ రాజ్యాల బలప్రయోగానికి ఒడిగట్టితే, అది దేశీతులా తద్దినం కొని తెచ్చుకొన్నట్లే కాగలదంటూ సోవియట్ విదేశాంగ మంత్రి షెపిలోవ్ చేసిన హెచ్చరికను కూడా ఆ పత్రికలు అత్యంత ప్రముఖంగా ప్రకటించాయి.

జర్మన్ వైమానికుల వాగ్దానం?

బ్రిటిష్ సైనిక ఎలాంటి కనుక ఈజిప్ట్‌పై దాడిచేస్తే, తాము వాలంటీర్లుగా ఈజిప్ట్ విమాన దళాలలో చేరతామంటూ ఒక పశ్చిమ "లోస్టాబర్డ్" కు చెందిన ఉద్యోగులు, వైమానికులు వాగ్దానం చేసినట్లు ఈజిప్ట్ పత్రిక ఒకటి నేడు ప్రకటించింది

[హిట్లర్ పాలనలో జర్మన్ ప్రభుత్వ వైమానిక శాఖకు చెందిన 'లోస్టాబర్డ్' జర్మన్ దేశం విమాన దళాలను ఏర్పరచరాదని నిషేధిస్తూ వర్సైల్స్ సంధి షరతులలో పేర్కొన్నారు అయితే హిట్లర్ అధికారంలోకి రాగానే ఆ సంధి షరతులను ధిక్కరించి 'లోస్టాబర్డ్' పేరులో విమానదళాలను ఏర్పరచాడు - సం]

మాస్కోకు షెపిలోవ్ పునరాగమనం

మాస్కో, ఆగస్టు 25

లండన్‌లో జరిగిన 22 దేశాల సూయజ్ సమావేశంలో సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడుగా పాల్గొన్న విదేశాంగమంత్రి షెపిలోవ్ నేడు మాస్కోకు తిరిగివచ్చారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

"సూయజ్ సమస్య పరిష్కారానికి దోహదకరం"

లండన్ సభ పర్యవసానంపై డల్లెస్ వ్యాఖ్యానం

వాషింగ్టన్, ఆగస్టు 25

సూయజ్ సమస్య శాంతియుత పరిష్కారానికి లండన్ సమావేశం ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొంటూ అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ లండన్‌నుంచి నేడిక్కడకు తిరిగివచ్చాక పత్రికా ప్రకటన ఒకటి జారీచేశారు

విమానంనుంచి దిగీదిగగానే ఆయన జారీచేసిన పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొన్నారు "లండన్ సమావేశంలో, సౌమ్యమైన మాటల్లో గట్టిగా వ్యక్తంచేయబడిన అభిప్రాయాలను ఈజిప్ట్ ప్రభుత్వం గౌరవిస్తుందనే ఆశిస్తున్నాం లండన్ సమావేశంలో సూచించబడిన మార్గం సూయజ్ సమస్య శాంతియుత పరిష్కారానికి ఎంతగానో తోడ్పడుతుంది ఐక్యరాజ్య సమితి సూత్రాలకు, ఉద్దేశాలకు అనుగుణంగా వుంది" లండన్ సమావేశ వివరాలను డల్లెస్ టెలిఫోను ద్వారా ప్రస్తుతం కాలిఫోర్నియాలో వున్న అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు తెలియచేయబోతున్నారు

"స్త్రీలను, పిల్లలను తక్షణం ఫ్రాన్సుకు పంపించండి"

ఈజిప్ట్‌లోని తన పౌరులకు ఫ్రెంచి ప్రభుత్వం హెచ్చరిక

కైరో, ఆగస్టు 25

కైరో, అలెగ్జాండ్రియా, పోర్టుసాయిద్, సూయజ్ పట్టణాలలో నివసిస్తున్న ఫ్రెంచి పౌరులందరు తమ స్త్రీలను, పిల్లలను ఆ యా ప్రాంతాలనుంచి తక్షణం స్వదేశానికి పంపించివేయటం మంచిదని ఫ్రెంచి ప్రభుత్వం నేడు మరొకసారి హెచ్చరించింది

ఈ హెచ్చరికలోని అంతర్యాన్ని గురించి ఈజిప్ట్‌లోని ఫ్రెంచి ప్రభుత్వ దౌత్యవర్గాలవారు ఫ్రెంచి పౌరులందరికీ వివరించి చెబుతున్నారని తెలుస్తోంది

చైనా తీరంపై అమెరికన్ విమానాలు

పెకింగ్ రేడియో ప్రకటన

హాంకాంగ్, ఆగస్టు 24

అమెరికన్ సప్తమనౌకాదళం, చైనా మధ్యభాగ సముద్రతీరంలో విస్తృతమైనా నౌకా విమాన కార్యకలాపాలు ప్రారంభించి, కమ్యూనిస్టులకు పూనుకున్నదని పెకింగ్ రేడియో నేటిరాత్రి తెలిపింది

చెంగ్సూ దీవులమీదికి 18 పార్లు అమెరికా విమానాలు వచ్చాయని కూడా పెకింగ్ రేడియో తెలియజేసింది

ఈప్రాంతంలోనే ఒక చాంగ్‌మూకా విమానానికి నష్టం కలిగించినట్లు సదరు చైనా వార్తా సంస్థ ప్రకటించింది

టాచెక్ దీవులకు ఆగ్నేయంగా అమెరికన్ యుద్ధనౌకలు, విమానాలు కనబడినట్లు కూడా రేడియో తెలిపింది జనవరి 18 తర్వాత అమెరికన్లు తిరిగి కమ్యూనిస్టులకు పూనుకోవడం ఇదే మొదటిసారి అవుతుందని పెకింగ్ రాష్ట్రంపైకి అమెరికన్ విమానాలు ఎగిరాయి

విజయవాడ మార్కెట్టు

ఆగస్టు 20 నుండి 26 వరకు ధరపట్టిక

విజయవాడ, ఆగస్టు 26

వెండి, బంగారం ధరలలో ఈ వారంలో యేమీ మార్పులేదు వారం మధ్యలో బంగారం ధర కొంచెం తగ్గినా వారాంతంలో యథాస్థితికి చేరుతున్నది

ధాన్యం, బియ్యం

ఈ వారంలో ధాన్యంధర కొంచెం పెరిగినా, బియ్యం ధరలుమాత్రం నిలకడగానే ఉన్నాయి

అపరాలు

అపరాల ధరలలో యేమీ మార్పులేదు కేసరిపప్పు, నూనె వారం మధ్యలో కొంచెం హెచ్చినా వారం ఆఖరులో తిరిగి తగ్గాయి పసుపుధర బాగా పెరిగిపోయింది సంచుల ధర కొద్దిగా పెరిగింది

అతి త్వరలో ... మంగళగౌరీమహాత్యంతో మాంగల్యాన్ని నిలుపుకున్న మహాసాధ్వి మహత్తరగాథ!

'నాగపంచమి' విర్తాతలు సమర్పించు మరో అద్భుత పౌరాణిక కళాఖండం!

వినోద్ ఫిల్మ్స్

గౌరీపూజ

తారాగణం నిహార్‌రాయ్ యశోధరకట్టా సులోచన, అనిరుద్ధాచార్య సప్రూ సుందర్ & కుంకుం

South Rights Controlled By

Chitra Distributors, Vijayawada-2

ప్రచురణకర్త, ముద్రాపకుడు, ప్రచురణకర్త — కాట్రగడ్డ రాజగోపాలరావు — ముద్రణ స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, బకింగ్‌హాంపేట, విజయవాడ సంపాదకవర్గం — కొటూరు హనుమంతరావు, (అధ్యక్షులు) కంఠంపాటి పట్టాభిరామయ్య, కాట్రగడ్డ రాజగోపాలరావు